RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 | సంచిక : 59 | ఆదిలాబాద్ | బుధవారం,జూలై 02, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## తెలంగాణ హక్కుల విషయంలో వెనక్కి తగ్గేదే లేదు..

- అవసరమైతే న్యాయ పోరాటం చేస్తాం
- బనకచర్లపై ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 2015లో చేసిన సంతకాలే తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనంగా మారాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర జలాల విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, తెలంగాణ హక్కుల సాధన కోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల' అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్ణయాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు.

కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీలకు గాను తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని, మిగిలిన 68 శాతం నీటిని ఆంధ్రప్రదేశ్‌కు



కేటాయించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని 2015లో వారే సంతకాలు చేశారని రేవంత్ ఆరోపించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతం ప్రకారం చూస్తే వాస్తవానికి తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ప్రాజెక్టులను గత పదేళ్లలో పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రానికి కేటాయించిన 299 టీఎంసీల నీటిని కూడా పూర్తిగా వాడుకోలేని దయనీయ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తమ ప్రాజెక్టులను పూర్తిచేసుకొని నీటిని తరలించుకుపోతోందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, నీటి హక్కుల పరిరక్షణలో వెనకడుగు వేసేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

## బాధలు తీర్చే దైవం బల్కంపేట ఎల్లమ్మ

- అమ్మవారికి కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించడం నా అదృష్టం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి





హైదరాబాద్ః హైదరాబాద్ ప్రజల బాధలు తీర్చే దైవం బల్కంపేట ఎల్లమ్మ అని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఆషాఢ మాసంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో బోనాల సందడి ఉంటుందని గుర్తు చేశారు. బోనం అంటే భోజనమని... గతంలో ఇక్కడ ఒక మహమ్మారి విభృంజిస్తున్న సమయంలో బోనాల సంస్కృతి వచ్చిందని... అది ఇక్కడి ప్రజల నమ్మకం అని మంత్రి చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో విపత్తు వచ్చి వందల మంది చనిపోతున్నప్పుడు బల్కంపేట ఎల్లమ్మ తల్లి రక్షణగా ఎందరో ప్రాణాలు కాపాడిందని గుర్తు చేశారు. బోనాల పండగ ఇక్కడి ప్రజలకు ఒక గొప్ప వేడుకగా మారిందన్నారు.

ఈసారి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రజా ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించి, ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసిందన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్నారని... అందుకోసం సకల ఏర్పాట్లు చేసినట్టు గుర్తు చేశారు. ఈరోజు బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిందని... రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తనకి రావడం చాలా అదృష్టంగా ఉందన్నారు. అమ్మవారి కళ్యాణం సందర్భంగా రాష్ట్రమంతా మంచి వర్షాలు పాడి పంటకు ఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు దేవాదాయ శాఖ మంత్రి సురేఖ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.



## చార్మినార్ జోన్‌లోనూ పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్..!

- జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి నేతృత్వంలో సీసీఎల్ఏను కలిసిన నాయకులు
- అతి త్వరలోనే ప్రారంభం కానున్న పదోన్నతుల ప్రక్రియ

హైదరాబాద్ : చార్మినార్ జోన్‌లోనూ సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్ వరకు పదోన్నతుల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని రెవెన్యూ జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి తెలిపారు. కోర్టు కేసు కారణంగా కేవలం చార్మినార్ జోన్‌లోనే పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జోన్లల్లో సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ తహశీల్దార్ వరకు పదోన్నతులను రెవెన్యూ జేఏసీగా ఇప్పటికే ఇప్పించడం జరిగిందన్నారు. మంగళవారం రెవెన్యూ జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో సీసీఎల్ఏ లోకేష్‌కుమార్‌ను డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తదితరులు కలిసి పదోన్నతుల గురించి వివరించారు. అర్హులకు వెంటనే పదోన్నతులను ఇవ్వాలని కోరారు. చార్మినార్ జోన్‌లో కోర్టు కేసు కారణంగానే పదోన్నతుల ప్రక్రియ నిలిచిందన్నారు. కోర్టు కేసు పరిష్కారం కావడంతో ఆగిపోయిన సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్ పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను చేపట్టి, వేగవంతం చేయాలని కోరారు. దీనిపై సీసీఎల్ఏ లోకేష్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే పదోన్నతుల ప్రక్రియను చేపట్టి అర్హులందికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## శాఖలో ఎన్నడు లేని విధంగా ప్రమోషన్లు,పోస్టింగ్స్ ఇచ్చుకున్నాం

- హుషారుగా పనిచేయండి
- హ్యామ్ రోడ్లు పది ప్యాకేజీలు మొదలు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి
- బ్లాక్ స్పాట్స్,వర్టికల్ కర్వ్లు ముందే ఐడెంటిఫై చేయాలి
- హ్యామ్ రోడ్ల డీపీఆర్, టెండర్ ప్రాసెస్ పై రెండు రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తాను
- రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని అన్ని రకాల పనుల్లో వేగం పెంచాలనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి శాఖ ప్రధాన కార్యాలయంలో అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పనుల్లో పురోగతి పెంచేందుకు ఖచ్చితంగా చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారి ఫీల్డ్ విజిట్ చేయాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. శాఖ పై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉంటానని, ప్రతి రివ్యూకు పనుల పురోగతి చూపించాలని చెప్పారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో నిత్యం సంప్రదింపులు జరుపుతూ మన రాష్ట్ర వాటా 300 కోట్ల ఫండ్ వచ్చేలా కృషి చేశానని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. బిల్స్ క్లియర్ అవుతుంటే అదే స్థాయిలో పనులు కూడా వేగంగా జరగాలనీ,పనులు పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదే కాబట్టి క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేస్తూ అన్ని రకాల పనుల్లో ప్రోగ్రెస్ చూపించాలన్నారు. శాఖలో ఎన్నడు లేని విధంగా సీఎంతో మాట్లాడి ప్రమోషన్లు,పోస్టింగ్స్ ఇచ్చుకున్నామని, హుషారుగా పనిచేసి ఆర్ అండ్ బి కి మరింత పేరు తీసుకురావాలని సూచించారు. హ్యామ్ రోడ్లు పది ప్యాకేజీలు మొదలు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇఎన్సి జయ భారతిని ఆదేశించారు. రోడ్ యాక్సిడెంట్స్ నిర్మూలించేందుకు బ్లాక్ స్పాట్స్,వర్టికల్ కర్వ్లు ముందే ఐడెంటిఫై చేయాలనీ సూచించారు. తెల్లాపూర్,అమీన్ పూర్,సంగారెడ్డి,మంచాల, చౌటుప్పల్ రోడ్లు, చిట్యాల,భువనగిరి, హాలియ మల్లేపల్లి రోడ్ల పై మంత్రి చర్చించారు. ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి ఆర్ అండ్ బి రోడ్ల కనెక్టివిటీ పెంచేందుకు భూ సేకరణ సమస్య కూడా లేకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.హ్యామ్ రోడ్ల డీపీఆర్, టెండర్ ప్రాసెస్ పై రెండు రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తానని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ నిధుల విడుదల పై సానుకూలంగా ఉన్నారనీ,హాస్పిటల్స్,రోడ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే బాధ్యత మనపై ఉంచారనీ అధికారులకు గుర్తు చేశారు. పినిషింగ్ స్టేజ్ పెండింగ్ లో ఉన్న ఆర్వోబిలు,మెడికల్ కాలేజీలు, టిమ్స్ హాస్పిటల్స్, కలెక్టరేట్లు వెంటనే పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

గురువారం నిర్వహించే సమీక్షలో అన్ని రకాల వివరాలతో సన్నద్ధంగా ఉండాలని,సి.ఈ ల పరిధిలోని ఎస్.ఈ లు,ఈ.ఈ లు మీటింగ్ లో పాల్గొనాలని చెప్పారు.ఇటీవల ప్రమోషన్స్, పోస్టింగ్స్ పొందిన వారు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమీక్షలో ఇంచార్జి ఈఎన్సి టి.జయ భారతి,సి.ఈ లు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,ఎస్.ఈ లు,ఈ.ఈ లు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 75 చరిత్ర సంవత్సరాల దేశ చరిత్ర లో సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక నిర్ణయం

- తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు..!



న్యూ ఢిల్లీ జూలై 1: 75 చరిత్ర సంవత్సరాల చరిత్ర కలిగిన దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నది. షెడ్యూల్డ్ కులాలు,

షెడ్యూల్డ్ తెగల సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు మొదటిసారిగా అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. దాంతో సుప్రీంకోర్టులో నాన్-జ్యుడీషియల్ పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందనున్నారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్ విధానం 23 జూన్ 2025 నుంచి అమలులోకి తీసుకువచ్చింది. ఇది భారత సుప్రీంకోర్టులో పరిపాలనా పనితీరులో భారీ మార్పునకు సంకేతంగా నిలుస్తున్నది.అయితే, ఈ రిజర్వేషన్లు న్యాయమూర్తులకు వర్తించదు. రిజిస్ట్రార్, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్, జూనియర్ కోర్ట్ అసిస్టెంట్, ఛాంబర్ అటెండెంట్ తదితర పోస్టులకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది.

సుప్రీంకోర్టులో రిజర్వేషన్ కింద మూడు కేటగిరిలు ఉంటాయి. అవి ఎస్సీ, ఎస్టీ, నాన్ రిజర్వ్డ్. రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్ విధానం వర్తిస్తే.. సుప్రీంకోర్టు మాత్రమే ఎందుకు మినహాయింపుగా ఉండాలి? మన విలువలు.. మన చర్యలకు అద్దం పట్టాలన్నారు. జూన్ 24న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) ఉద్యోగులకు సుప్రీంకోర్టులో 15 శాతం రిజర్వేషన్లు లభించనుండగా.. డ్యూల్డ్ తెగ (ఎస్టీ) వర్గానికి 7.5 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. రోస్టర్ లేదంటే రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్తినట్లయితే వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కు తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది.

## తెలంగాణ రైజింగ్ - 2047" లక్ష్యం దిశగా కార్యాచరణ ప్రణాళిక

**హైదరాబాద్, జూలై 01**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "తెలంగాణ రైజింగ్ - 2047" లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ "మిషన్ కర్మయోగి" అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారీలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు.

అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు.పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ (సిటి & ఎక్సైజ్) ముఖ్య కార్యదర్శి .రిజ్వీ, జిఎడి (సర్వీసెస్) కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఓ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సర్కారు కళాశాలలపై

### నమ్మకం సన్నగిల్లుతోందా?

ఒకప్పుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ లభించాలంటే చాలా కష్టపడాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రయివేటు, కార్పొరేట్ విద్య అంతకంతకూ పెరుగుతోంది. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లకు కొదవలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లోనే ఈ పరిస్థితి ఉంది. అందులో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అలాగే ప్రభుత్వ రంగంలోని హైస్కూల్స్, జడ్పీ స్కూళ్లతో ప్రభుత్వ కళాశాల మధ్య సమన్వయం కూడా తగ్గిపోతోంది. ఈ ప్రభావం కళాశాలల్లో విద్యార్థులు తగ్గడానికి కారణమవుతోంది. దీంతోపాటు చాలామంది విద్యార్థులు క్రమంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి ప్రయివేటుకు, కార్పోరేట్‌కు ఇంటర్ విద్య నెట్టివేయబడిన పరిస్థితి కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతంలో హైస్కూల్ విద్య వరకు చదివిన విద్యార్థులు, డ్రాపౌట్ అవుతూ ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్ చదవటం లేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన వారు కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా, చాలామంది విద్యార్థులు వారి కుటుంబంలో వారు మాత్రమే ప్రభుత్వ ఇంటర్ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత వారు ప్రయివేటు కార్పోరేట్ స్కూళ్లవైపు మొగ్గుచూపడం ఎక్కువగా ఉన్నది. దీనికి ఉన్నత విద్యారంగంలో వచ్చిన మార్పులు కూడా ఒక కారణం. నూతన ఆర్థిక విధానాల ప్రభావం కూడా కొంత ప్రభావం చూపింది.

కార్పోరేట్ కళాశాలల ప్రచారం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లుతోంది. దీన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అది చేయకపోవడం వలనే రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు తమ పిల్లల చదువులకు అప్పులు చేసి అవస్తలు పడుతున్నారు. కార్పొరేట్ మాయలో పడి తమ కుటుంబ వార్షికాదాయంలో అత్యధిక డబ్బు చెల్లిస్తూ నష్టపోతున్నారు. ఈ యాజమాన్యాలకు పాలకులతో అత్యంత సన్నిహిత రాజకీయ సంబంధాలు ఉన్నాయి! ప్రభుత్వ విధానాలు నిర్ణయించే ఈ నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కార్పో రేట్, ప్రయివేటు కళాశాలల నిర్వహణలో భాగస్వామ్యమవుతున్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో ఇంటర్మీడియెట్ ఒక పెద్ద వ్యాపార వస్తువుగా మారిదంటే దానికి కారణం పాలకుల మద్దతే! దీంతోనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తం సంపాదించే మార్గంగా కార్పోరేట్ కళాశాలల యాజమాన్యం మారిపో యింది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులే 99 శాతం మంది చేరుతున్నారు. ఉన్నత వర్గాల వారు చేరటం లేదు. ఇందులో పౌర సమాజం, ప్రజల భాగస్వామ్యం తగ్గుతోంది. రాష్ట్రంలో గత 2024 -25 విద్యా సంవత్సరంలో సుమారు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9,97,012 పైగా విద్యార్థులు వివిధ మేనేజ్‌మెంట్ల నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో మొత్తం సుమారు 3019 (వివిధ మేనేజ్‌మెంట్‌ల)లో 424 ప్రభుత్వ జూనియర్ కళాశాలల (ప్రస్తుత విద్యా సంవత్సరంలో 440 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు) సుమారు జనరల్, ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో కలిపి లక్షా 70 వేల మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం 9,97,012 మంది వార్షిక పరీక్షలకు హాజరయ్యారు.

ప్రభుత్వం విద్యారంగంలో మార్పులు తీసుకురావడం కోసం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించాల్సిన అంశం. రాష్ట్రంలో సుమారు పదిలక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్న ఉన్నత విద్యలో కీలకమైన ఇంటర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం మంచి విషయం. అయితే ఇంటర్ విద్యను కార్పోరేట్ శక్తుల నుంచి కాపాడి అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 కమిషన్‌కు పలు సూచనలు చేసింది.అందులో ముఖ్యమైనవి ఏమిటంటే? ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ బోధనలో పటిష్టమైన ప్రణాళికలుండాలి. సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను, సిలబస్‌ను మార్చాలి. ఒకేషనల్ విద్యలో కొత్త కోర్సులకు ప్రాధాన్యతనివ్వాలి. ఆర్ట్స్ కోర్సులు చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్ అవకాశాలు ఉండే విధంగా సిలబస్‌ను మార్పుచేసి ప్రణాళికలు రూపొందించాలి. కళాశాలలకు లాభార్జన దృష్టితో కాకుండా దీర్ఘకాల సమాజాభివృద్ధి దృష్టితో చూసి నిధులివ్వాలి. రాష్ట్ర బడ్జెట్‌లో పదిహేను శాతం నిధులు కేటాయించాలి. విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌లు ప్రతినెలా అందించాలి. వ

ధ్యాహ్నం భోజన పథకం కూడా ప్రవేశపెట్టాలి. విద్యార్థినీ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి. ఇది లేకపోవడం వలన చాలామంది బాలికలు పదోతరగతి వారి గ్రామంలోనే చదువుకొని, ఆ తర్వాత ఉన్నత చదువులు చదవలేక డ్రాపౌట్ అవుతున్న పరిస్థితి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు (కామన్ యూనిఫామ్) ఏకరూపు దుస్తులు పంపిణీ చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అటెండెన్స్ ప్రతిరోజు వారి తల్లిదండ్రులకు సెల్ ఫోన్‌కు మెసెజ్ ద్వారా పంపించేటట్లు ఆధునిక పరికరాలు అందచేయాలి. విద్యార్థుల ప్రగతి నివేదన రిపోర్టు (పోగ్రెస్ కార్డు) ప్రతినెలా తల్లిదండ్రులకు ఇవ్వాలి. కళాశాల అధ్యాపకుల్ని ప్రభుత్వ యాజమాన్యంలోని హైస్కూళ్లకు నోడల్ ఆఫీసర్‌గా కేటాయించాలి. హైస్కూల్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులతో సమన్వయంగా ఉండాలి. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి హైస్కూల్ కళాశాల మధ్య సమన్వయం పెంచుకుని, వివిధ రకాలైన యాక్టివిటీస్ సంబంధిత జూనియర్ కళాశాల నుంచి పదోతరగతి విద్యార్థులకు పరిచయం చేయాలి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి గురించి అయా నియోజకవర్గం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మూడునెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల మానసిక, శారీరక వికాశానికి తరచుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించాలి. జిల్లాలో ఇంటర్ విద్యను పర్యవేక్షించడానికి 26 మంది డి.ఐ.ఇ.ఓ. (డిస్ట్రిక్ట్ ఇంటర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్) పోస్టులను మంజూరు చేసి వెంటనే భర్తీ చేయాలి.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమారు 36 జూనియర్ కళాశాలలకు ప్రిన్సిపాల్ అండ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల్ని కేటాయించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక లేదా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకుండా శాశ్వత ప్రాతిపదికన నియామకాలు ఉండాలి. క్రమబద్ధీకరణ కాకుండా ఆగిపోయిన ఒకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి. గెస్ట్ ఫ్యాకల్టీకి రెమ్యునరేషన్ పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతి జూనియర్ కళాశాలలో స్వీపర్, స్కావెంజర్‌ను నియమించాలి. ప్రతి కళా శాలలో విద్యార్థినీ, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలి. ప్రహరీ, గేటు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్ మొదలగు కోర్సులకు సరైన విధంగా నిర్వహించాలి.ప్రభుత్వ ఇంటర్ విద్య సమూల ప్రక్షాళన జరగాలంటే, విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరగాలంటే ప్రభుత్వం ఈ సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# వెలిసిన విప్లవ కవిత్వం

చరబండ రాజు (అసలు పేరు బండి రాజేశ్వరరావుబీ జననం: 1944, మగ్దూంపూర్ గ్రామం, షాద్‌నగర్ సమీపం, మహబూబ్‌నగర్ జిల్లాబీ మరణం: జూలై 2, 1982) తెలుగు సాహిత్యంలో ఉద్యమ ప్రేరణగా నిలిచిన ఓ అరుదైన స్ఫూర్తి. సామాజిక అర్ధ రాత్రులలో వెలుగైనవాడు. ఆయన కవిత్వం అణచివేతకు వ్యతిరేకంగా ఒక తీవ్ర గళంగా మారింది. తాను చూసిన దురదృష్టాల్ని అక్షరాల్లోకి నింపి, ప్రజల జీవన యథార్థాన్ని పద్యంలోకి మలచిన మహోన్నత రచయిత.చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొన్న రాజు, జీవన పోరాటమే పాఠశాలగా స్వీకరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ప్రతికూలమైనప్పటికీ, చదువు మీద ఆయన ఆసక్తి తగ్గలేదు. పైగా అది జీవితాన్ని అర్థం చేసుకునే సాధనగా మారింది. అణగారిన వర్గాల బాధ, శోషితుల ఆక్రోశం, పీడితుల పీడలను ఆయన స్వానుభూతిగా పొందినవాడు. ఈ వేదనలే ఆయనలో విప్లవ భావజాలానికి విత్తనాలు చల్లి, కలాన్ని కత్తిలా మారుస్తాయి. విద్యార్థి దశ నుంచే వామపక్ష సిద్ధాంతాలు, మార్క్సిజం, అంబేడ్కర్ ఆలోచనలు ఆయనను ఆకర్షించాయి. సమాజంలో ప్రతిష్టితమైన ధనవంతుల గొప్పదనాన్ని ప్రశ్నించే ధైర్యం ఆయనలో నాటివేసింది. ప్రజల జీవనసత్యాలను, వారి అభాగ్యాలను, ఆవేదనల్ని ఆయన పదాల్లో ప్రతిబింబించారు. రచనల ద్వారా కేవలం భావోద్వేగాన్ని కాక, ఉద్యమ శక్తిని, ప్రేరణను నూరిపోసిన వాడు.రాజు రచనల్లో "సముద్రం", "గమ్యం", "పాటల పంట" వంటి కవితా సంపుటులు ప్రసిద్ధి పొందాయి. ఆయేవి కేవలం సాహిత్య పరమైన కృషి కాదు ౦ అవి విప్లవ గీతాలు. కార్మికుల శ్రమ, రైతుల వేదన, దళితుల నిరాశ, గిరిజనుల గొంతులన్నీ ఆ కవితల్లో ఒక్కటయ్యాయి. ఆయన భాష సూటి, సరళమైనది. ప్రజలకు దగ్గరగా ఉండేలా, వారి భాషను పూనుకునేలా రచన చేశారు. అందుకే ఆయన పదాలు పల్లె గడపల్లోనూ, ఉద్యమ వేదికల మీదనూ, జైలు గదుల్లోనూ ప్రతిధ్వనించాయి. చరబండ రాజు జీవితం కవిత్వంతో పాటు ఉద్యమాలకి అంకితమైంది. ప్రభుత్వ వ్యతిరేకత, దమన చర్యలపై గళమెత్తినందుకు ఆయన్ను అనేకసార్లు అరెస్టు చేశారు. అయినా ఆయన పోరాట పంథా మారలేదు. కలాన్ని ఉక్కుపాదంగా మలిచి, శబ్దాన్ని నినాదంగా తీర్చి ప్రజల ఆక్రోశానికి ప్రతిధ్వనిగా నిలిచినవాడు. అరెస్టులు, నిర్బంధాలు, ఆరోగ్య సమస్యలు – ఇవేవీ ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేక పోయాయి. రచయితగా కాకుండా పాత్రికేయునిగా కూడా ఆయన పాత్ర విశేషమైనది. "ఉద్యమ'' పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించిన సమయంలో విప్లవ ఆలోచనలను ప్రజల్లోకి చొప్పించేందుకు విస్తృతంగా రచనలు చేశాడు. సామాజిక, రాజకీయ విశ్లేషణలతో కూడిన వ్యాసాల ద్వారా చైతన్యాన్ని నింపాడు. ఆయన రచనలన్నీ ఒక పాఠశాల వలె. ఉద్యమ భావజాలాన్ని నేర్పించే పాఠాలు. ఆయన రచనల్లో అంబేడ్కర్ భావజాలం, మార్క్సిస్టు సిద్ధాంతం, మానవీయ తత్వం మేళవించాయి. శోషిత వర్గాల సంక్షేమమే ఆయన రచనల గుండెచప్పుడు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడిన కలం ఆయనది. ఆయన భావనలు కేవలం పాఠశాలలు, వేదికలకే పరిమితం కాలేదు

– ఉద్యమాలలో, ప్రదర్శనలలో, పాటలుగా మారి ఊపిరి లేని ప్రజలకు ఊపిరివ్వ గలిగాయి. 1982 జూలై 2న మెదడు క్యాన్సర్ కారణంగా రాజు తన పోరాట యాత్రను ముగించారు. కానీ ఆయన మరణించినా, ఆయన ఆలోచనలు మరణించలేదు. ఆయన రచనలు ఇప్పటికీ యువ ఉద్యమకారుల చేతుల్లో నినాదాలుగా వినిపిస్తాయి. మార్పు కోసం పరిగెడుతున్న ప్రతి పాదంలో, నిరసనగా మారిన ప్రతి కంఠంలో, న్యాయం కోసం నలిగిన ప్రతి గుండెల్లో చరబండ రాజు పదాలు మౌలిక శక్తిగా మారుతూనే ఉన్నాయి. చరబండ రాజు కవిత్వం ఒక ఉద్యమ శబ్దం. ఆయన జీవితం ఒక మార్గదర్శక దీపం. తన జీవితాన్నే ప్రజల కోసం అంకితం చేసిన ఈ విప్లవ కవి, తెలుగు సాహిత్యంలో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజల స్వరం. చరబండ రాజు – ఒక పద్యం కాదు, ఒక ప్రజా చరిత్ర.

# అంతా అధిష్ఠానం చేతుల్లోనే..

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం.మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు.

అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది.

డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్‌ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్‌ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# గ్రహాంతరవాసులు ఉన్నారా ?

(02 జూలై "ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల (యూఎఫ్ఓ) దినం'' సందర్భంగా)

అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టీవీ సీరియల్స్‌ను చూస్తున్న మనం ఎన్నడూ గుర్తించని వస్తువులను అంతరిక్షంలోంచి రావడం లేదా ఎగిరిపోవడం చూస్తున్నాం, ఉత్సుకతతో తిలకించి ఆశ్చర్య పోతున్నాం. అంతరిక్షంలో మానవ సంబంధం లేని గ్రహాంతరవాసులకు చెందిన ఫ్లయింగ్ సాసర్స్ లేదా డిస్కులను చూశామని చెప్పే వ్యక్తులను గూర్చి వింటున్నాం. ఇలాంటి మానవుడు ఇప్పటి వరకు 'గుర్తించని ఎగిరే వస్తువు'లను "అన్ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ లేదా యూఎఫ్ఓ" అని పిలుస్తూ, పలు పరిశోధనలు చేస్తున్నాం. 02 జూలై 1947 రోజున న్యూమెక్సికో సమీపాన "రూజ్వెల్ యూఎఫ్ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్" కావడం జరిగిందని, ఇది గ్రహాంతరవాసులకు చెంది ఉండవచ్చని ప్రచారం చేస్తూ ప్రతి ఏట 02 జూలై రోజున " యూఎఫ్ఓ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

ప్రపంచ యూఎఫ్ఓ దినం కార్యక్రమాలు: 2020 ఏప్రిల్‌లో అమెరికన్ రక్షణ శాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని, అంతరిక్షంలో ఎగిరే వస్తువులను గురించి కొన్ని ఆసక్తికర విషయాలను బయట పెట్టడం జరిగింది. ప్రపంచ యూఎఫ్ఓ దినం వేదికగా గ్రహాంతరవాసులు లేదా వస్తువుల పట్ల అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన సినిమాలు లేదా టీవీ సీరియల్స్ చూడడం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు/డాక్యుమెంటరీలను చూపడం, వాటి గురించి చర్చించడం, పరిశోధనలు కొనసాగించడం లాంటివి ఏర్పాటు చేయవచ్చు.

ఇప్పటికీ యూఎఫ్ఓల పట్ల కచ్చితమైన రుజువులు లేనప్పటికీ, అవి ఉన్నాయనే భావనలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఏలియన్, ఈటీ, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యూఎఫ్ఓల పట్ల కొంత అవగాహన కలుగవచ్చు.

# పేటెంట్ నుండి ప్రపంచ ప్రసారం వరకూ: మార్కొని వైజ్ఞానిక యాత్ర

**1897 జూలై 2...రేడియో కోసం పేటెంట్ పొందిన దినం**

1897లో ఇటలీకి చెందిన యువ శాస్త్రవేత్త గూగ్లీమొ మార్కొని లండన్‌లో రేడియో కోసం పేటెంట్ పొందిన ఘట్టం ప్రపంచ సమాచార చరిత్రలో విప్లవాత్మక మలుపు తీసుకు వచ్చింది. వైర్లు లేకుండా దూర ప్రాంతాలకు సంకేతాలను పంప గల సాంకేతికతను విజయ వంతంగా అభివృద్ధి చేయడంలో మార్కొని సుస్పష్టమైన ముందడుగు వేసాడు. అతని ఆవిష్కరణ ఆధునిక టెలికమ్యూనికేషన్‌కు పునాది వేసింది.మార్కొని 1874లో ఇటలీలో జన్మించి, బాల్యం నుంచే విద్యుత్, మాగ్నెటిజం, తరంగాలపై ఆసక్తి పెంచుకున్నాడు. జర్మన్ శాస్త్రవేత్త హెయిన్‌రిచ్ హెర్ట్జ్ నిర్వహించిన ఎలక్ట్రో మాగ్నెటిక్ తరంగాల ప్రయోగాలపై లోతుగా అధ్యయనం చేసి, 1895లో తన స్వగృహంలో వైర్లను ఉపయోగించకుండా సంకేతాలను ప్రసారం చేసే ప్రయోగాలను ప్రారంభించాడు. ప్రారంభంగా కొన్ని మీటర్ల దూరానికే సంకేతాలను పంపగలిగిన ఈ పరికరాలను మరింత మెరుగుపరిచి, కిలోమీటర్ల దూరాన్ని అధిగమించే స్థాయికి చేర్చాడు.1897 జూలై 2న బ్రిటిష్ పేటెంట్ కార్యాలయం నుండి అతనికి "వైరులేని టెలిగ్రాఫీ వ్యవస్థ"కు పేటెంట్ నంబర్ %+దీ189612039ూ%, మంజూరు చేసింది. అదే ఏడాది బ్రిటన్‌లో 'ది వైర్‌లెస్ టెలిగ్రాఫ్ అండ్ సిగ్నల్ కంపెనీ'ను స్థాపించాడు. ఇది తరువాత "మార్కొనీస్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ కంపెనీ"గా మారింది. ఇదే సంస్థ ద్వారా మార్కొని తన పరిశోధనలకు మరింత గతి కల్పించాడు.1901లో మార్కొని అట్లాంటిక్ మహా సాగరాన్ని దాటి తొలిసారిగా ఇంగ్లండ్ నుంచి కెనడా న్యూఫౌండ్లాండ్ వరకు తారంగిక సంకేతాన్ని విజయవంతంగా పంప గలిగాడు. ఈ ఘనత ఆయనకు



అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. 1909లో రేడియో కమ్యూనికేషన్ రంగంలో చేసిన విశేష కృషికి గాను ఆయనకు నోబెల్ ఫిజిక్స్ బహుమతి లభించింది. ఈ పురస్కారాన్ని కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్‌తో కలసి పంచుకున్నాడు.1912లో టైటానిక్ నౌకా ప్రమాద సమయంలో మార్కొని అభివృద్ధి చేసిన తారంగిక పరికరాల ద్వారానే అత్యవసర సమాచారాన్ని ఇతర నౌకలకు, తీర ప్రాంతాలకు పంప గలిగారు. వందలాది ప్రాణాలను రక్షించడంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషించింది. ఈ సంఘటన రేడియో ప్రయోజనాలను ప్రపంచానికి పరిచయం చేసింది.రేడియో అభివృద్ధి తరువాతి దశల్లో మరింత వేగంగా జరిగింది. 1920లో అమెరికాలో మొట్టమొదటి వాణిజ్య రేడియో ప్రసారాలు ప్రారంభమయ్యాయి. 1923లో బ్రిటన్‌లో బీబీసీ (%దీదీజ%) ఏర్పాటు అయ్యింది. 1936 నాటికి నాటకాలు, సంగీత ప్రదర్శనలతో రేడియో వినోద వేదికగా మారింది. ప్రపంచ యుద్ధాల సమయంలో రేడియోను రాజకీయ ప్రచారాలకు, మానవ హక్కుల ప్రచారానికి వేదికగా వినియోగించారు.భారతదేశంలో 1927లో మొదటి రేడియో ప్రసార కేంద్రం ముంబయిలో స్థాపించ బడింది. 1936లో ఆకాశవాణి ఏర్పడి, దేశవ్యాప్తంగా సమాచారాన్ని విస్తరించేందుకు పాలు పంచుకుంది. 1957లో ప్రారంభమైన 'వివిధ భారతి'తో పాటలు, వినోద కార్యక్రమాలు ప్రజల మనసులు గెలుచుకున్నాయి. 2001 తర్వాత ప్రైవేట్ ఎఫ్.ఎం. స్టేషన్లు రంగంలోకి ప్రవేశించి, రేడియో వినికిడి అనుభవాన్ని ఆధునీకీకరించాయి.నేటి డిజిటల్ యుగంలోనూ రేడియో తన ప్రాధాన్యతను కోల్పోలేదు. మొబైల్ ఫోన్లు, కారు స్టీరియోలు, ఆన్‌లైన్ రేడియో యాప్‌లు రేడియో వినికిడికి సులభతరం చేశాయి. నగరాల నుంచే కాదు, గ్రామీణ ప్రాంతాల వరకు కూడా ఇది సముచిత సమాచారం, వినోదం, మరియు సామాజిక అవగాహన కార్యక్రమాల వేదికగా కొనసాగుతోంది.గూగ్లీమొ మార్కొని 1897లో సాధించిన విజయం కేవలం ఒక శాస్త్రీయ ఘట్టంగా కాక, మానవ సంబంధాల వికాసానికి, ప్రపంచీకరణకు, సమాచార విప్లవానికి పునాది వేసింది. రేడియో రూపంలో ప్రపంచానికి అందించిన సేవ ఆయనను శాశ్వతంగా శాస్త్ర చరిత్రలో నిలిపింది. అతని ఆవిష్కరణలతో ప్రారంభమైన ప్రయాణం ఈ రోజు డిజిటల్ కమ్యూనికేషన్ వరకూ విస్తరించి, సాంకేతిక విజ్ఞాన పరిణామంలో ఒక గాఢమైన అధ్యాయంగా నిలిచి పోయింది.

# చరబండ రాజు: ప్రజల గళంగా వెలిసిన విప్లవ కవిత్వం

**జూలై 2...చరబండ రాజు వర్ధంతి**

చరబండ రాజు (అసలు పేరు బండి రాజేశ్వరరావుబీ జననం: 1944, మగ్దూంపూర్ గ్రామం, షాద్‌నగర్ సమీపం, మహబూబ్‌నగర్ జిల్లాబీ మరణం: జూలై 2, 1982) తెలుగు సాహిత్యంలో ఉద్యమ ప్రేరణగా నిలిచిన ఓ అరుదైన స్ఫూర్తి. సామాజిక అర్ధ రాత్రులలో వెలుగైనవాడు. ఆయన కవిత్వం అణచివేతకు వ్యతిరేకంగా ఒక తీవ్ర గళంగా మారింది. తాను చూసిన దురదృష్టాల్ని అక్షరాల్లోకి నింపి, ప్రజల జీవన యథార్థాన్ని పద్యంలోకి మలచిన మహోన్నత రచయిత.చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొన్న రాజు, జీవన పోరాటమే పాఠశాలగా స్వీకరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ప్రతికూలమైనప్పటికీ, చదువు మీద ఆయన ఆసక్తి తగ్గలేదు. పైగా అది జీవితాన్ని అర్థం చేసుకునే సాధనగా మారింది. అణగారిన వర్గాల బాధ, శోషితుల ఆక్రోశం, పీడితుల పీడలను ఆయన స్వానుభూతిగా పొందినవాడు. ఈ వేదనలే ఆయనలో విప్లవ భావజాలానికి విత్తనాలు చల్లి, కలాన్ని కత్తిలా మారుస్తాయి.విద్యార్థి దశ నుంచే వామపక్ష సిద్ధాంతాలు, మార్క్సిజం, అంబేడ్కర్ ఆలోచనలు ఆయనను ఆకర్షించాయి. సమాజంలో ప్రతిష్టితమైన ధనవంతుల గొప్పదనాన్ని ప్రశ్నించే ధైర్యం ఆయనలో నాటివేసింది. ప్రజల జీవనసత్యాలను, వారి అభాగ్యాలను, ఆవేదనల్ని ఆయన పదాల్లో ప్రతిబింబించారు. రచనల ద్వారా కేవలం భావోద్వేగాన్ని కాక, ఉద్యమ శక్తిని, ప్రేరణను నూరిపోసిన వాడు.రాజు రచనల్లో "సముద్రం", "గమ్యం", "పాటల పంట" వంటి కవితా సంపుటులు ప్రసిద్ధి పొందాయి. ఆయేవి కేవలం సాహిత్య పరమైన కృషి కాదు ౦ అవి విప్లవ గీతాలు. కార్మికుల శ్రమ, రైతుల వేదన, దళితుల నిరాశ, గిరిజనుల గొంతులన్నీ ఆ కవితల్లో ఒక్కటయ్యాయి. ఆయన భాష సూటి, సరళమైనది. ప్రజలకు దగ్గరగా ఉండేలా, వారి భాషను పూనుకునేలా రచన చేశారు. అందుకే ఆయన పదాలు పల్లె గడపల్లోనూ, ఉద్యమ వేదికల మీదనూ, జైలు గదుల్లోనూ ప్రతిధ్వనించాయి.చరబండ రాజు జీవితం కవిత్వంతో పాటు ఉద్యమాలకి అంకితమైంది. ప్రభుత్వ వ్యతిరేకత, దమన చర్యలపై గళమెత్తినందుకు ఆయన్ను అనేకసార్లు అరెస్టు చేశారు. అయినా ఆయన పోరాట పంథా మారలేదు. కలాన్ని ఉక్కుపాదంగా మలిచి, శబ్దాన్ని నినాదంగా తీర్చి ప్రజల ఆక్రోశానికి ప్రతిధ్వనిగా నిలిచినవాడు. అరెస్టులు, నిర్బంధాలు, ఆరోగ్య సమస్యలు %-% ఇవేవీ ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేక పోయాయి.రచయితగా కాకుండా పాత్రికేయునిగా కూడా ఆయన పాత్ర విశేషమైనది. "ఉద్యమ" పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించిన సమయంలో విప్లవ ఆలోచనలను ప్రజల్లోకి చొప్పించేందుకు విస్తృతంగా రచనలు చేశాడు. సామాజిక, రాజకీయ విశ్లేషణలతో కూడిన వ్యాసాల ద్వారా చైతన్యాన్ని నింపాడు. ఆయన రచనలన్నీ ఒక పాఠశాల వలె. ఉద్యమ భావజాలాన్ని నేర్పించే పాఠాలు.ఆయన రచనల్లో అంబేడ్కర్ భావజాలం, మార్క్సిస్టు సిద్ధాంతం, మానవీయ తత్వం మేళవించాయి. శోషిత వర్గాల సంక్షేమమే ఆయన రచనల గుండెచప్పుడు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడిన కలం ఆయనది. ఆయన భావనలు కేవలం పాఠశాలలు, వేదికలకే పరిమితం కాలేదు %-% ఉద్యమాలలో, ప్రదర్శనలలో, పాటలుగా మారి ఊపిరి లేని ప్రజలకు ఊపిరివ్వ గలిగాయి.1982 జూలై 2న మెదడు క్యాన్సర్ కారణంగా రాజు తన పోరాట యాత్రను ముగించారు. కానీ ఆయన మరణించినా, ఆయన ఆలోచనలు మరణించలేదు. ఆయన రచనలు ఇప్పటికీ యువ ఉద్యమకారుల చేతుల్లో నినాదాలుగా వినిపిస్తాయి. మార్పు కోసం పరిగెడుతున్న ప్రతి పాదంలో, నిరసనగా మారిన ప్రతి కంఠంలో, న్యాయం కోసం నలిగిన ప్రతి గుండెల్లో చరబండ రాజు పదాలు మౌలిక శక్తిగా మారుతూనే ఉన్నాయి.చరబండ రాజు కవిత్వం ఒక ఉద్యమ శబ్దం. ఆయన జీవితం ఒక మార్గదర్శక దీపం. తన జీవితాన్నే ప్రజల కోసం అంకితం చేసిన ఈ విప్లవ కవి, తెలుగు సాహిత్యంలో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజల స్వరం. చరబండ రాజు %-% ఒక పద్యం కాదు, ఒక ప్రజా చరిత్ర.

# మద్యం మత్తులో జీవితాలు ఉక్కిరి బిక్కిరి



కుటుంబాలు విచ్ఛిన్నంప యువత భవిష్యత్తు చెరలో%ా% గ్రామీణ జీవనానికి మత్తు ముంచెత్తుతోంది పెద్దపల్లి జిల్లా జులై 1 (వుదయం) ప్రతినిధి: పొద్దంతా కష్టపడి సంపాదించిన డబ్బు సాయంత్రానికి మద్యం బాటిళ్లలో దూరిపోతోంది. ఒక్కో ఊర్లో కనీసం ఒక బెల్ట్ షాప్ ం బహిరంగంగా బిజినెస్. ఎక్కడో గౌడ్ ఇంట్లో, లేక కిరాణా షాపు మూలన%ా% వీటి చుట్టూ మత్తులో మునిగిన బతుకులే.ఇలా దోసుకుంటున్న వారే నైతికత పేరుతో మాట్లాడటం "దయ్యాలు వేదాలు వల్లించడమే"గా గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఎక్కడున్నారన్న ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం లేదు. పనివాళ్లు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత%ా% వీళ్లలో చాలా మంది ఆదాయంలో సగాన్ని మద్యం మీద ఖర్చు చేస్తున్నారు. "ఇంటికి సరుకులకి డబ్బు లేదు%ా% మద్యం మాత్రం తప్పదు" అంటున్నారు మహిళలు. మత్తు ఉక్కుపాదం ఇలా నలుపుతోంది: భార్యాభర్తల మధ్య గందరగోళాలు, విడాకుల వరకు వెళ్తున్న బంధాలు పిల్లల చదువులకు చుక్కెదురవుతోంది మహిళలపై హింస, వేధింపులు పెరిగిపోతున్న వాస్తవం యువతలో మద్యం బానిసత్వం నానాటికీ పెరిగిపోతోంది ప్రజలు నిస్సహాయతతో ఇలా అంటున్నారు: "ఊరిలో సంపాదించిన డబ్బు రెండు దిశలకే కిరాణా దుకాణాలు, మద్యం విక్రయాలకే. చూస్తున్నా, మాట్లాడేవాళ్లే లేరు ''ఇలా బహిరంగంగా మద్యం అమ్ముడవుతుంటే పిల్లలు ఏం నేర్చుకుంటారు? గ్రామ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పుడే తీసుకోవలసిన చర్యలు: గ్రామాల్లో మద్యం విక్రయాలపై కఠిన నియంత్రణ మద్యం బానిసులైన వారికి మానసిక, వైద్య పునరావాసం యువతలో వ్యసన నివారణపై అవగాహన ఇప్పుడు స్పందించకపోత తర్వాత మిగిలేది శూన్యం మత్తు ఊర్లను ముక్కలుగా చీల్చుతోంది. దీనిపై చర్యలు తీసుకోవాల్సింది ప్రభుత్వమే కాదు ం ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తిలో చైతన్యం మొదలవ్వాలి. ఊరిని కాపాడేది చైతన్యం ం మత్తు తొలగించేది సంకల్పం.

# పదవీ విరమణ చేసిన వారికి

## కుటుంబ ప్రేమను పంచండి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూలై 01 (వుదయం ప్రతినిధి) పదవి విరమణ చేసిన తల్లిదండ్రు లకు వారి వారి పిల్లలు ప్రేమను పంచుతూ చూసుకోవాలని రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ పేర్కొన్నారు రామచంద్రపురం బలుసు కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం జరిగిన రామచంద్రపురం ఏ ఎస్సైలు గా పని చేసే పదవి విరమణ చేసిన బి మల్లికార్జునరావు పి నాగార్జున రావు దంపతులకు పోలీసు శాఖ తరపున ఘనంగా సత్కారం జరిగింది ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న తమ పేరెంట్స్ ను ముందుగా గుర్తించాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందన్నారు ఇరువురు ఎంతో ఆదర్శనీయమైన ఉద్యోగం చేసి పదవి విరమణ చేశారని మరెందరకో ఆదర్శనీయులుగా నిలిచారని సిఐ పేర్కొన్నారు అలాగే ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరితోటి స్నేహపూర్వకంగా ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించిన ఏఎస్ఐ మల్లికార్జునరావు నాగార్జునల ఇరువురికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రకృతి రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

## -డాక్టర్ చెన్నయ్య




నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి) ప్రకృతి రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రముఖ డాక్టర్ చెన్నయ్య అన్నారు మంగళవారం డివైఎఫ్ఐ జులై 1 నుండి 5 తేదీ వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఆయన మొక్క నాటి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని వాటిని రూపుమాపే ఆయుధం మొక్కేనని ఆయన అన్నారు దేశంలో అనేక నగరాలలో వాయు కాలుష్యం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో దేశ పౌరులందరూ కాలుష్య నివారణలో బాధ్యతగా కృషి చేయాలని ఆయన తెలిపారు భావితరాలకు ఆస్తులు ఎన్ని ఇచ్చినా ఆక్సిజన్ లేకుంటే మానవ మనుగడవే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు డివైఎఫ్ఐ యువజన సంఘం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగా విషయమని ఆయన పేర్కొన్నారు యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సమాజానికి దోహదపడే విధంగా మెలగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు జిల్లా నాయకులు కుర్మయ్య సుల్తాన్ శివ రాము తదితరులు పాల్గొన్నారు

# జానో జాగో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా తంజీవుల్ రెహమాన్ నోమాని నియామకం.

## – జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షుడు సయ్యద్ నిసర్ అహ్మద్ ఉత్తర్వులు అందజేత.



హైదరాబాద్, జులై 1 (వుదయం ప్రతినిధి): జానో జాగో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని నియమితులయ్యారు. ఈ మేరకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జానో జాగో సంఘం విస్తరణకు మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో జానో జాగో సంఘం జిల్లా, పట్టణ, మండల, గ్రామ కమిటీలను నూతనంగా ఎంపిక చేయాలని తంజీవుల్ రహమాన్ నోమానికి సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని మాట్లాడుతూ తమ జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ ఆదేశాలనుసారం రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ''మత రాజకీయాలు మాకొద్దు అభివృద్ధి ఫలాలు కావాలి" అన్న తమ సంఘం నినాదాన్ని ముస్లింలలోకి విస్త్రుతంగా తీసుకెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు.

# వరుస దళిత విద్యార్థుల ఆత్మహత్యలు

## –ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి: "ఎస్సీ విద్యార్థుల విషయంలో ఈ నిర్లక్ష్యం ఎందుకు?"





పెద్దపల్లి జిల్లా జూలై 1 (వుదయం) ప్రతినిధి: హైదరాబాద్ షేక్‌పేట్ లో గోరంట్ల ప్రభాస్ ఆత్మహత్య ఘటన మరువకముందే, వరంగల్ పర్కాల ఎస్సీ గురుకులంలో ఏకు శ్రీవాణి అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. నాలుగు రోజుల్లో మూడు దళిత విద్యార్థుల మృతులు రాష్ట్రాన్ని కలిచివేస్తున్నా... అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం గమనార్హం. విద్య కోసం పోరాడుతున్న విద్యార్థులు నిరాహార దీక్షలు చేస్తుంటే, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నా ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవడం లేదని పెద్దపల్లి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కట్కూరి సందీప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు."సంక్షేమ గురుకులాలు ఒకప్పుడు విద్యాసౌధాలైతే, ఇప్పుడు ప్రతీకార పాలనలో మృత్యుస్థలాలుగా మారిపోయాయి. విద్యా కమిషన్, సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం బాధాకరం" అని విమర్శించారు. "బిడ్డలారా... జీవితం అమూల్యం. దయచేసి ఆత్మహత్యలు చేయొద్దు. ఈ పాలన త్వరలోనే ముగుస్తుంది. న్యాయం చేసే సమయం దగ్గర్లో ఉంది" అంటూ సందీప్ విద్యార్థులకు ఆకులుపడ్డాడు.

# నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

## -రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్



గద్వాల జూలై 01 (వుదయం ప్రతినిధి) గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణలో భాగంగా రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్, సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. గద్వాల రూరల్ ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్, వారి సిబ్బంది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, వారి సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి : పి డి ఎస్ యు




హసన్ పర్తి, జులై 2 ( వుదయం ప్రతినిధి) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని, డీఈవో ఆఫీస్ లో సూపర్డెంట్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు. పాఠశాలలలో తాగునీటి సమస్య మరియు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, మరుగుదొడ్ల శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి విద్యార్థులు, మహిళా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా ఎదగలేక పోతున్నారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్, రేవంత్, మోక్షిత్, జ్ఞానేశ్వర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నిక ల్లో సత్తా చాటాలి.

## -కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల్లో చర్చించాలి
## -ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి, జూలై 1 (వృదయం ప్రతినిధి ): వర్ధన్నపేటమండలం, నల్లవెల్లి గ్రామ ఎంపీటీసీ పరిధిలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసంముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి మాటల్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజలలో చర్చించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదు..? కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదు..కాంగ్రెస్ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదు.? ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేదు..కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు..దళిత బంధు 10 లక్షలు కాదు. 12 లక్షలుఇస్తాంఅన్నసన్నాసులు ఎందుకు ఇస్తలేరు..?? రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలి ..!! కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అనిఎందుకుఇయ్యలేదు..? ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు..? జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదు..? డి ఏ లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసంచేసింద్రు..? ఆటో అన్నలకి ఇస్తానన్న10,000ఎందుకుఇయ్యలేదుఅనిప్రశ్నించారు ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,గ్రామ ఇంచార్జ్,మాజీ ఎంపీపీ అన్నమనేనిఅప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, గ్రామ పార్టీఅధ్యక్షులుతాటికాయల సురేష్ మాజీ సర్పంచ్ ముత్యాల దేవేంద్ర సంపత్ మాజీ ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు మండల ఇన్చార్జిలు ఆర్ ఎల్ ఈ అంజన్ రావు పెంచాల కుమారస్వామి మాజీ రైతు కన్వీనర్ వేమన చారి, పిఎసిఎస్ డైరెక్టర్ వాసుదేవా రావు మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు,యూత్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడా సంస్థలతో స్వర్ణకారుల పొట్ట కొట్టొద్దు

## -స్వర్ణకార సంఘం



నాగర్ కర్నూల్ జూలై 01(వుదయం ప్రతినిధి) బడా సంస్థలకు గ్రామీణ ప్రాంతాలలో సైతం అనుమతులు ఇచ్చి స్వర్ణకారుల పొట్టలు కొట్టవద్దని స్వర్ణకార సహకార సంఘం సభ్యులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మలబార్ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కులవృత్తులపై ఆధారపడే మమ్మల్ని ఇలాంటి బడ కార్పొరేట్ సంస్థలు వచ్చి చాలామంది స్వర్ణకారులు జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇట్టి కార్పొరేట్ సంస్థను మూసివేయాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు రవీంద్రాచారి, నాగర్ కర్నూల్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్ చారి, ప్రధాన కార్యదర్శి బోమ్మోజు రాజు చారి, ఉపాధ్యక్షులు కొన్నాల శ్రీనివాసాచారి, దొంతోజు శేఖర్ ఆచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరోజు వేణు చారి, అశోక్ ఆచారి, వరప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

## -జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ.
## -రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.
## -రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం.
## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 01 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ ముత్యంపేట గ్రామాల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చిట్టాపూర్ ముత్యంపేట గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేయించి చిట్టాపూర్ నుండి ముత్యంపేట వరకు ఆయా గ్రామ ప్రజలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆయా గ్రామల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చిట్టాపూర్ గ్రామం నుండి ముత్యంపేట గ్రామం వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముత్యంపేట చిట్టాపూర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యులను సన్మానించిన వాసంశెట్టి సత్యంలి.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (వు దయం ప్రతినిధి): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, వారి నిస్వార్థ సేవలు వెలకట్టలేనివని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ తోపాటు పలువురు వైద్యులను మంగళవారం దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ వైద్యవృత్తి అతి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యులకే ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించి గౌరవిస్తారన్నారు. కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ఎనలేని సేవలందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కరోనా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళులు అర్పించారు. ప్రాణదాతలైన వైద్యులపై అక్కడక్కడా దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించుకోవడం మన కనీస బాధ్యత అన్నారు. ఆరోగ్య భారత్, ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు వైద్యులే ప్రధాన భూమిక పోషించాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంకు, కూటమి నాయకులకు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి ఆయోగ్ లో దేశ వ్యాప్తంగా 5వ స్థానం వచ్చిన గట్టు

**-కృషి చేసిన అధికారులను అభినందించిన**

**-జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**

గద్వాల జూలై 01 (వుదయం ప్రతినిధి) నీతి ఆయోగ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్%-%5లో స్థానం స్థానం దక్కించుకున్న గట్టు బ్లాక్‌లో కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా పెట్టుకుని మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ విడుదల చేసిన 2024%-25 ు%4 డెల్టా ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ దేశంలో 5వ స్థానం, జోన్%-%3లో 2వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ విజయానికి గుర్తింపుగా గట్టు బ్లాక్‌కు నీతి ఆయోగ్ నుంచి రూ.1 కోటి పురస్కారం దక్కిందని తెలిపారు. ఈ విజయం సాధించినందుకు గట్టు మండలంలోని అధికారులు, విభాగాధి పతులు, ఫ్రంట్ లైన్ సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో 100% కెపిఐ లక్ష్య సాధన కోసం ఇదే అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖ కు సహకరిస్తున్న ఎస్ బి ఐ సంజీవని, భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎమ్ వి ఫౌండేషన్ వారిని అభినందించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఐదు కీలక రంగాలలో ఉన్న 39 పనితీరు సూచికలను సమర్థంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం గట్టు బ్లాక్ కంపోజిట్ స్కోర్ 69.43గా ఉండగా,దీన్ని మరింత మెరుగుపరచి 100% లక్ష్య సాధనవైపు ముందుకు సాగేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డిపిఒ నాగేంద్రం, జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఎంపిడిఒ చెన్నయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఏకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు.

**-పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడీఏకు ఘన సన్మానం.**



పరకాల జూన్ 30 (వుదయం ప్రతినిధి): పరకాల మండల ఎరువులు పురుగు మందులు మరియు విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, శివాజీ, లక్ష్మణ్ ఆధ్వర్యం లో పరకాల ఏ డి ఏ పదవి విరమణ కార్యక్రమంను పరకాల స్వర్ణ గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జెడిఎ అనురాధ వారు ముఖ్య అతిథిగా పాల్గొని పరకాల ఏడిఏ వంగ రవీందర్ ని పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి పరకాల ఏడిఏ గా పదవి విరమణ పొందిన తమరి సేవలు మరువలేనివని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కరీంనగర్ భూపాలపల్లి ములుగు జిల్లాల వ్యవసాయ అధికారులు పరకాల మండల పరిధిలోని ఆత్మకూరు నడి కూడా, దామార, శాయంపేట, పరకాల మండలాల వ్యాపారస్తులు ఏడిఏ ని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఏ డి ఏ రవీందర్ మాట్లాడుతూ 33 సంవత్సరాల తన సుదీర్ఘ వ్యవసాయ అధికారి ప్రయాణంలో పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తన డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లుకి మరియు కార్యక్రమానికి హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడీఏకు ఘన సన్మానం.



పరకాల జులై1 (వుదయం ప్రతినిధి) పరకాల ఏడిఏ పరిధి ఎరువులు పురుగు మందులు మరియు విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యం లో పరకాల ఏ డి ఏ పదవి విరమణ కార్యక్రమంను పరకాల స్వర్ణ గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గందె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు,వరంగల్ జెడిఎ అనురాధ వారు ముఖ్య అతిథిగా పాల్గొని పరకాల ఏడిఏ పదవి విరమణ పొందిన వంగ రవీందర్ గారిని పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి పరకాల ఏడిఏ గా పదవి విరమణ పొందినారు. వీరి సేవలు మరువలేనివని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కరీంనగర్ భూపాలపల్లి ములుగు జిల్లాల వ్యవసాయ అధికారులు పరకాల మండల పరిధిలోని పరకాల,ఆత్మకూరు, నడికూడ, దామెర, శాయంపేట మండలాల వ్యాపారస్తులు ఏడిఏ ని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఏ డి ఏ రవీందర్ మాట్లాడుతూ 33 సంవత్సరాల తన సుదీర్ఘ వ్యవసాయ అధికారి ప్రయాణంలో పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తన డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ పదవి విరమణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు అన్ని మండలాల అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, వాడికారి శివాజీ,ఎర్రం లక్ష్మణ్ అశోక్,రమేష్,రవితేజ,మల్లికార్జున్ గార్లకి , మరియు కార్యక్రమానికి హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భారత కార్మికోద్యమ చరిత్రలో సముచిత స్థానంలో

**-ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్**



గద్వాల జూలై 01 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా లోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫీస్ లో మంగళవారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జండాను అధ్యక్షులు సూరజ్ ఎగురవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బీ రంగారావు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్లాటినం జూబ్లీ సంబరాలను జరుపుకుంటున్న సందర్భంగా ఆనాటి కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటే తప్ప ఆవిర్భావం సాధ్యపడని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఖ్యాపరంగా చాలా చిన్నది అయినప్పటికీ విశాల ప్రయోజనాలను సాధించి పెట్టింది. ధిక్కరించలేని పని పద్ధతుల, నోరెత్తలేని పని షరతుల, చెయ్యి చాచలేని చాలీచాలని జీవిత సత్యాలు, లెక్క పెట్టలేని ఇష్టారీతి ప్రైవేటు పరిపాలన విధానాల పర్యవసానాలనే పురిటి నొప్పుల నుండి ప్రోత్సహించబడినదే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పడింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 74 ఏళ్ల అప్రతిహత ప్రయాణాన్ని పూర్తిచేసుకుని 2025 జూలై ఒకటో తారీకు నుండి ప్లాటినం జూబ్లీ వసంతంలోకి అడుగుచున్నది. ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆవిర్భావాన్ని కన్న ముందే స్థాపించబడిన ఏఐఐ ఈఏ, ఎల్ఐసి జాతీయకరణకు కారణమవడమే కాకుండా ఎల్ఐసి అప్రతిహత ప్రయాణానికి చోదక సాధనంగా ఉపయోగపడిందని చెప్పడంతో ఎలాంటి సందేహం లేదు. లైఫ్ ఇన్సూరెన్స్ జాతీయకరణ సాధించబడిన తర్వాత ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశ్రమించలేదు. ఐదు కోట్ల ప్రభుత్వ మూలధనంతో 385 కోట్ల మొత్తం లైఫ్ పందుతో ప్రారంభమైన ఎల్ఐసి ప్రస్థానాన్ని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఒక దిశ నిర్దేశంతో ముందుకు నడిపించింది. 1969 లో 14 బ్యాంకుల జాతీయకరణ పూర్తి గావించిన ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎల్ఐసి విస్తరణ పై అంత శ్రద్ధ పెట్టలేదు. 1984 లో అధికారం చేపట్టిన రాజీవ్ గాంధీ ఆధ్వరంలోని కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ని ఐదు ముక్కలు చేయాలన్న ప్రతిపాదన చేసింది. అట్టి ప్రతిపాదనను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్వ నాయకులు ఆనాటి పార్లమెంట్ సభ్యులు సునీల్ మైత్రా వారి చాకచక్యంతో ఎల్ఐసి ని ముక్కలు చేయడం వల్ల జరిగే నష్టాలను నాటి ప్రధానికి రాజీవ్ గాంధీకి వివరించి చెప్పారు. అప్పుడు ఆ ప్రతిపాదనను ఆపేశారు. 1984 నుండి 1993 వరకు విపరీతమైన విస్తరణ భారత జీవిత బీమా రంగంలో చోటుచేసుకుంది. 1995 లో కంప్యూటరీకరణ అంగీకరించి ఉద్యోగులందరికి ఒక ఇంక్రిమెంట్ కూడా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సాధించి పెట్టి దేశంలో టెక్నాలజీని అందిపుచ్చుకునే సంస్థల్లో ప్ర ప్రథమంగా ఎల్ఐసి నిలబడేలా ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేసింది. వాటాల ఉపసంహరణను వ్యతిరేకించిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యాపార అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఉద్యోగులను పురమాయిస్తూ, మెగా బిజినెస్ డే అని దేశవ్యాప్తంగా పిలుపు ద్వారా నూతన మైలురాళ్లను నమోదు చేసేలా ఎల్ఐసి ఉద్యోగులు, ఫీల్డ్ ఫోర్స్ ప్రోత్సహించింది. అందుచేత 385 కోట్లతో ప్రారంభమైన ఎల్ఐసి నేడు 54 లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్న అత్యంత బలవంతమైన ఆర్థిక వ్యవస్థగా దేశంలో స్థిరపడింది. యజమాన్యం బొంబాయి, మద్రాస్, బెంగళూరు, ధార్వాడ్, మీరట్, న్యూఢిల్లీ, ఆరు డివిజన్లో పాక్షిక లాకౌట్ ప్రకటిస్తే, దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించిన పోరాటానికి స్పందించి ఆనాటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి రఘునాథ్ రెడ్డి 24 జనవరి 1974 రోజున ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకత్వంతో న్యూఢిల్లీలో చర్చలు జరిపి యజమాన్యం తో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకత్వాన్ని ఆహ్వానింపజేసి వారి ద్వారానే లాకౌట్ చేయబడిన న్యూఢిల్లీ డివిజనల్ ఆఫీస్ గేట్లను తెరిపించారు. అంతేకాకుండా స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు, కళాజాత, సెమినార్లు, వంటివన్నీ నిర్వహిస్తూ భారతదేశంలోని ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేటు ప్రాబల్యం ఉండకూడదు అన్న నినాదాన్ని అహర్నిశలు ప్రచారం చేస్తూనే వస్తుంది ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్. దీంతోపాటు అనేక సందర్భాలను పార్లమెంట్ సభ్యులను, ఎమ్మెల్యేలను, మంత్రులను, ఇతర అనేకమంది ప్రముఖులను ఇన్సూరెన్స్ సంఘంలో ఎఫ్డిఐ పెంపు అవసరం లేదని తెలియపరుచున్నాము అని రంగారావు తెలిపారు. ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి ఉద్యోగుల జీతభత్యాలు గర్వించదగిన స్థాయిలో ఉన్నాయని చెప్పడానికి సందేహం లేదు. ఇలాంటి పరిణామం దానంతట అదే జరిగింది కాదు. ఎల్ఐసి జాతీయకరణకు ముందు ఉన్న 245 ప్రైవేట్ కంపెనీలలోని ఉద్యోగుల జీతభత్యాలకు ఎక్కడ సాటి లేదు. స్టాండడైజేషన్ అనే నినాదంతో డిసెంబర్ 5 1996 ఒక రోజు సమ్మెకు ఏఏ పిలుపునిచ్చి సాధించింది. ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలు ప్రవేశించాయి. కనుక ఇకపై వేతన సవరణ అసాధ్యమని ప్రభుత్వానికి వత్తాసు పలికే కొందరు ప్రచారం చేసినప్పటికీ అన్ని వేతన సవరణలను బకాయి ఏర్పడిన తేదీ నుండి ఏరియర్స్ తో సహా సాధించి పెట్టిన ఘనత ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాత్రమే దక్కుతుంది అని తెలియజేశారు. 1991 లో నూతన ఆర్థిక విధానాల అమలు ప్రారంభమైన తర్వాత కేంద్రం ఏర్పరచిన మల్హోత్ర కమిటీ ఎల్ఐసి డివిజనల్ ఆఫీసులను మూసి వేయమని ప్రతిపాదించిన ఇక ఉద్యోగాలు ఓడిపోతాయని చాలామంది భయపడ్డారు. కానీ దాన్ని దీటుగా ఎదుర్కొని ఆ పరిస్థితుల నుండి ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తప్పించింది. 2000 సంవత్సరంలో బూజు హెరాయిన్ అండ్ హెూ మిల్టన్ అనే కమిటీ సిఫార్సు మేరకులో 4500 మంది ఉద్యోగులు అధికంగా ఉన్నారని వెంటనే కంపల్సరీ రిటైర్మెంట్ ప్రకటించాలని ప్రతిపాదన వచ్చింది. దీనిని కూడా అధిగమించేలా యజమాన్యంతో చర్చించి ఉద్యోగుల తొలగింపు సరికాదు ఎల్ఐసి విస్తరణకు ప్రయత్నాలు చేపట్టాలని చేసిన ప్రతిపాదన ద్వారా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సఫలికృతమైంది. ఇప్పుడు కూడా రిటైర్మెంట్లు పెరుగుతున్న సందర్భంగా మరింత రిక్రూట్మెంట్ జరగాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోరుతూ ఇప్పటికే మేనేజ్మెంట్ స్పందించటం లేదు. అంచేత రేపు అనగా జూలై 9న జరగబోవు సమ్మెలో కూడా ఇది ప్రధాన అంశంగా ఉంటుందని రంగారావు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో క్లాస్3 ఎంప్లాయిస్, క్లాస్ టు ఎంప్లాయిస్, క్లాస్ వన్ ఎంప్లాయిస్, మేనేజర్, ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వుదయం ప్రతినిధి) వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రైతు ఉత్పత్తి సంఘాలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, సహకార సంఘాలకు డ్రోన్స్ పంపిణీపై వ్యవసాయ, ఉద్యాన, సహకార, డిఆర్డీఓ, నాబార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు డ్రోన్ల వినియోగంపై చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేసేందుకు 12 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మండలాల వారీగా ఒక్కో మండలానికి ఒక డ్రోన్ చొప్పున పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకోసం విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల నుండి సభ్యులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ మూడు కేటగిరీల సంఘాలను ప్రామాణికంగా తీసుకుని మండలానికి ఒకటి చొప్పున అన్ని మండలాలు కవరు అయ్యేలా డ్రోన్లు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీసీఓ వాల్యా నాయక్, నాబార్డు ఈజిఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో మెనూ పాటించాలి జిల్లా విద్యాధికారి యాదయ్య



కాసిపేట జులై 1 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని చింతగూడ వరి పేట ప్రాథమిక పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) మోడల్ స్కూల్ వసతి గృహాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య మండలంలోని ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యం పల్లి భావనని పరిశీలించి పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా కొత్త భవనం మంజూరు కొరకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా చింతగూడ వరి పేట పాఠశాలలో మౌలిక వసతుల ను పరిశీలించారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మెనూ పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని సరిత కు సూచించారు .మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం లో గల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ,మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం కేర్ టేకర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పరస్పర సమన్వయంతో వసతి గృహం లోని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేలా చూడాలని సూచించారు పాత వరి పేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ కి సూచించారు చింతగూడ పాఠశాలలో విద్యార్థుల స్థాయిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లా విద్యాశాఖ అధికారి వెంట మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి ఖలీల్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని సరిత ఉన్నారు

# సిజనల్ వ్యాధులు ..జర..జాగ్రత్తగా ఉండాలి.




పినపాక నియోజకవర్గం జూలై 1 (వృదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జోరున వర్షాలు కురుస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున జర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యశాఖ సూచనలు చేస్తూ ఉంది.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. డెంగ్యూ ,మలేరియా, కలరా టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మొదట వర్షంలో తడవడంతో జలుబుతో మొదలై గొంతు నొప్పి తలనొప్పి జ్వరం ఇలా రోగానా వచ్చే అవకాశాలు ఉన్నాయి.వర్షపు నీటిని నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వైద్యులు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి శుభ్రం చేసుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల బెడద లేకుండా చూసుకోవడం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. మురుగునీళ్లు వాడికి నీళ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలి లేకపోతే దోమలు వృద్ధి చెందే అవకాశాలుంటాయి ఎప్పటికప్పుడు దోమలు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది అంతేకాకుండా మురుగు నీరు ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి లార్వాలు దోమలు వృద్ధి చెందుతున్న తగిన చర్యలు తీసుకోవాలి.సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ఈ వర్షాకాలంలో చాలా జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉంది మన జాగ్రత్తలే మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది .సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండడానికి, పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, సురక్షితమైన నీటిని మాత్రమే తాగడం మరియు వర్షం నీరు నిలిచిపోయే ప్రదేశాలను నివారించడం వంటి చర్యలు చేపడుతున్నాం. ఈ కాలంలో వేడి చేసి వడకట్టిన నీటిని సేవించడం శ్రేయస్కరం. డెంగీ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా మెదడు వాపు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. బూర్గంపాడు మండలం పీహెచ్సీ పళ్ళు తక్షణ స్పందన బృందాలను ఏర్పాటుచేసి నిరంతరం 24 గంటలు అందుబాటులో ఉండి దోమల నివారణ నిల్వ నీటిలో సంతానోత్పత్తి నివారణకు మందు పిచికారి చేయాలి.

ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నా అధికారులు అన్ని స్లమ్ ఏరియాలో ఈ డ్రై డే కచ్చితంగా నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలి. చిన్నపిల్లలకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో చిన్న పిల్లలు ఈ కాలం ఎక్కువగా వర్షంలోనూ మురికి నీళ్లలో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఒకవేళ జలుబు జ్వరం వస్తే సంబంధిత చిన్న పిల్లల డాక్టర్ను సంప్రదించాలి. డాక్టర్ సలహాతో ఎప్పటికప్పుడు పిల్లలకు మందులు వాడాలి. చుట్టుపక్కల మురికి నీళ్ళు లేకుండా చూసుకోవాలి పిల్లలను వీలైనంత వరకు ఆ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. కాచి వేడి చేసిన నీటిని వారికి అందిస్తూ వేడి వేడి పాలు ఇవ్వాలి. పెద్దవాళ్లకు ఏదైనా జరుగు జ్వరం వస్తే వారు వెంటనే ఆవిరి పెట్టడం వైద్య సలహాతో చికిత్స పొందాలి లేకపోతే పిల్లలకు కూడా వ్యాపించే అవకాశాలు ఉంటాయి. డెంగీ మలేరియా కేసులు నమోదు అయితే ? వాటిపై చర్యలు ఏమిటి ? బూర్గంపాడు మండల కేంద్రంలోని మొరంపల్లి బంజర లో పీహెచ్సీ, మండల కేంద్రంలో సిహెచ్ సి రెండు ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగీ మలేరియా కేసులు ఎక్కువగా నమోదైతే వెంటనే ఆయా ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు పెట్టాలి. ఎక్కడన్నా ఒక కేసు నమోదు అయితే అక్కడ మెరుగైన చికిత్సలు అందించాలి. ఈ నేపథ్యంలో ఆ పరిధిలోని ఆశా కార్యకర్తలతో ఇంటింటా జ్వరం సర్వే చేపట్టాలి. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలి. కొన్ని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. సీజనల్ వ్యాధులకు పిహెచ్సిలు పల్లెదావఖానల పనులు ఏమిటి?ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానలు సీజనల్ వ్యాధుల నివారణ మరియు చికిత్సలో ముఖ్యమైన పాత్ర పోషించాలి. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ ను అందించడంలో ఒక ముఖ్యమైన లింక్. ఇవి నివారణ ప్రోత్సాహక చికిత్స పునరావస మరియు ఉపశమన సేవలను అందించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పల్లె దవఖానాలో అన్ని రకాల మందులు నిలువలు ఉంచుకోవాలి. మలేరియా డెంగీ ద ఇతర వ్యాధి నిర్ధారణకు సంబంధించిన కిట్లు అందుబాటులో ఉంచాలి. దోమల నివారణకు పిచికారి ద్రావణాలు అందుబాటులో ఉంచుకొని ఆయా ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యపరంగా మీరిచ్చే సలహా ఏమిటి బూర్గంపాడు మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే గురుకులాలు హాస్టల్లో పాఠశాలలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.

ఇందుకోసం ప్రత్యేక ప్రోగ్రాం చేయాలి. ప్రతి నెల మొదటి వారంలో క్యాంపులు చేపడితే. సీజనల్ వ్యాధులు నివారణ జరిగే అవకాశాలుంటాయి అవసరమైతే రక్త పరీక్షలు చేయాల్సిన అవసరం ఉంది. ఆకుకూరలు, కూరగాయలు శుభ్రంగా ఉండేది శుభ్రంగా ఉండి తాజా కొనుక్కోవాలి. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. చదువుకునే పరిసర ప్రాంతాలు రాత్రిపూట పడుకునే పరిసరాలు దోమలు లేకుండా ఎప్పటికప్పుడు సంబంధించిన నివారణ చర్యలు చేపట్టాలి ఫాగింగ్ చేయాలి. ఏది ఏమైనా జూన్ నెల నుంచి వర్షాకాలం ప్రారంభం లేపద్యంలో తగిన జాగ్రత్తలు ప్రభుత్వ వైద్యశాఖ అధికారులు తీసుకోవాల్సిన అవసరం ఉంది అలాగే సామాన్యుల సైదులు తమ పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధి పట్ల అప్రమంతంగా ఉంటూ రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు నివారణ చర్యలు పాటించాలి అప్పుడే ఈ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండే అవకాశాలు ఉంటాయి

# సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.



మధిర జూలై 1 (వృదయం ప్రతినిధి) డాక్టర్స్ డే సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర ప్రజా వైద్యశాల డాక్టర్లు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వాసిరెడ్డి సతీష్, శ్రీదేవి గార్లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు మాట్లాడుతూ మధిరలో 1968 జూన్ 27న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి చే ప్రారంభించిన ప్రజా వైద్యశాల నేటి వరకు నిర్విరామంగా, నిరాఘంటంగా ప్రజలకు వైద్య సేవలు అందించారనికొనియాడారు. పేదలకు ఉచిత వైద్యం అందించడంలో డాక్టర్ రామనాథం ఎప్పుడు ముందుండేవారిని తెలిపారు. అదే వరవడిని ఆయన కుమారుడు కోడలు డాక్టర్ సతీష్ శ్రీదేవి కొనసాగించి నేడు అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ 57 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రజా వైద్యశాల ను మధిర పరిసర ప్రాంత ప్రజలు బాగా ఆదరించారని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటికీ వైద్యశాల ద్వారా అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇదే వృత్తిని తమ వారసులు కూడా కొనసాగించే అత్యుత్తమ వైద్య సేవలు అందించటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ, కుంచం కృష్ణారావు, చల్లా సత్యనారాయణ,వందనపుశ్రీనివాసరావు, షేక్ జహంగీర్, వేముల నవీన్ కుమార్,వట్టే సైదులు,బాహటం శ్రీనివాసరాజు, జల్లా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వృదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇట్టి నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, ఇట్టి పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వృదయం ప్రతినిధి) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని సంబంధిత శాఖ అధికారులు విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పని ప్రదేశంలో ఉన్న పిల్లలను పోలీసు బృందాలు, వివిధ శాఖల సమన్వయంతో దాడులు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా గతేడాది 24 పిల్లలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, డి డబ్ల్యూ ఓ,మల్లీశ్వరి, సి డబ్ల్యూ సి, వెల్ఫేర్ కమిటీ మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినోద, డీసీసీబీ, సీసీస్ ఇన్స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, ఎన్జీవో ఆర్గనైజేషన్లు, రెవెన్యూ, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలపై కాంగ్రెస్ ప్రభుత్వం పర్యవేక్షణ కరువు.

**-విద్యార్థి మృతికి కారణాలు తెలపాలి.**

**-బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్.**



పరకాల జులై 1(వృదయం ప్రతినిధి): పరకాల మండలంలోని మలక్కపేట గురుకుల పాఠశాలలో దళిత విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధ కలిగించే విషయమని బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణలో ప్రతి ఒక్కరు విద్యను నేర్చుకునేందుకు గురుకులాలను అభివృద్ధిపరిచి విద్యార్థి కష్టసుఖాలను పాలుపంచుకున్న కేసీఆర్ నేడు రాష్ట్రంలో అధికారంలో లేకపోవడంతో విద్యార్థుల జీవితం అగమ్యగోచరంగా ఏర్పడిందని పేర్కొన్నారు. నాడు ప్రతి విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించిన ఘనత ఉంటే నేడు ఉరి కొయ్యలు ఎక్కుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంలో కనపడుతుందని అన్నారు. గురుకులంలో విద్యార్థులను ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని దానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు బాధ్యత వహిస్తూ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యావ్యవస్థలో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా ప్రణాళికలు అమలుపరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల పక్షన నిలబడి న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలి

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె, పుల్లయ్య**



జులై 1 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): అసమానతలు లేని సమ సమాజ స్థాపన లక్ష్యంగా ప్రజా సమస్యలు పై అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె పుల్లయ్య పిలుపునిచ్చారు. దమ్మపేట మండల పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులకు దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు అధికారంలోకి రావడానికి అలవి గాని హామీలు ఇచ్చి తమ స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప ప్రజల ప్రయోజనాలు విస్మరించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతం లో బూర్జువా పాలకులు విధానాల వలన అన్ని రంగాలు సంక్షోభంలో చిక్కుకున్నాయని ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా రోజురోజుకు పడిపోతుందని అన్నారు. మతరాజకీయాలు దేశానికి నష్టం: మత రాజకీయాలు భారతదేశం అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో నైనా మత ప్రాతిపదికపై పరిపాలన చేసిన ప్రభుత్వం ఏది మనుగడలో లేదని , ప్రజా సమస్యలు పరిష్కరించే విధానం ఆ పాలక పార్టీలు లేనప్పుడు బుర్జువ పాలకులు కు దేశ సంపదను దోచి పెట్టేందుకు ప్రజా సమస్యలను పక్కదారు పట్టించేందుకు మతకోణం ఆ పాలక పార్టీ ఎంచుకుంటుందని అన్నారు. ఈ విధానాల ఫలితంగానే అన్ని వ్యవస్థలు ధ్వంసం చేయబడి ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు చేసిన చరిత్రలు మరవరాదని అన్నారు. ఉత్తమ సిద్ధాంతం కమ్యూనిజంబీ ఈ శిక్షణ తరగతులు భాగంగా మధ్యాహ్నం క్లాస్ భారత రాజకీయాలు సిపిఎం విశిష్టత అనే క్లాసును ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో వివిధ ప్రాంతాలు భాషలు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశమని, రాజ్యాంగం ప్రకారం పరిపాలన సాగించినప్పుడే కొంతవరకు ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలనే ధ్వంసం చేస్తుందని ప్రజా సమస్యలపై గొంతు ఎత్తితే నిరంకుశంగా అనిచివేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజా సమస్యలపై అవగాహన కలిగి వాటిని పరిష్కరించే శక్తి ఒక సిపిఎంకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్ బాబు, శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, కేశవరావు, అప్పారావు, కోరం గోపిరాజు, మడకం వెంకటేష్, తంగళ్ళమూడి రమేష్, మురహరి రఘు, కొప్పుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి పై ఎమ్మెల్యే నాగరాజు చేసిన వాక్యాలు అవాస్తవం, అనుచితం.

**-ఎర్రబెల్లిని విమర్శిచడం సిగ్గు చేటు.**

**-పాలకుర్తి,వర్ధన్నపేట నియోజకవర్గాల్ని అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లిది.**

**-నాగరాజు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**-వర్ధన్నపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి**



పర్వతగిరి,జూలై 01, ( వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ అనేక స్థాయిలలో ఎర్రబెల్లి పై ఆధారపడిన విషయాలను మర్చిపోతే ఎలా పోలీస్ అధికారిగా ఉన్న సమయంలో సహాయం పొంది మర్చిపోయి మాట్లాడడం విడ్డూరం ఎన్టీఆర్,చంద్రబాబు,కెసిఆర్ లాంటి గొప్ప నాయకుల మన్ననలు పొందిన చరిత్ర దయాకర్ రావుది దొరల పెత్తనం అని అంటున్నావ్ నీ చుట్టూ ఉన్న దొరలు లేనిదే నియోజకవర్గం తిరగలేని పరిస్థితి నీది భవిష్యత్తులో మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిచే అవకాశం లేదు మీ ముఖ్యమంత్రే జనాలు నన్ను దొంగను చూసినట్లు చూస్తున్నారు అని స్వయంగా ఒప్పుకున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని చోట్లా బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది. ఇప్పటికైనా నోరు దగ్గరపెట్టుకొని మాట్లాడండి లేదంటే గ్రామాల్లో అడుగడుగునా అడ్డుకుంటాం బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తకాదు ఉద్యమంలో దెబ్బలు తిని జైల్లో ఉన్న వాళ్ళం మర్చిపోవొద్దు. దయాకర్ రావు పై విమర్శలు చేయడం అంటే ఆకాశం పై ఉమ్మివేసుకోవడమే అని విమర్శ నీ కింద చెంచలకి దయాకర్ రావు నీ విమర్శించే స్థాయి లేదు ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,బి.ఆర్.ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీ మార్కెట్ చైర్మెన్స్ గుజ్జ సంపత్ రెడ్డి,గోపాలరావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎలెందర్ రెడ్డి,వేణుగోపాల్,కుమారస్వామి, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల 27వ,వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రమట్టి

## వీధి రాజకి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు



(గద్వాల జులై 0 1 వుదయం కేంద్రంలోని 27వ వార్డుకు చెందిన ఎర్రమట్టి వీధి రాజ్ కి గద్వాల జిల్లా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు గద్వాల నియోజకవర్గలో ఒక కష్టాలు పడి కాంగ్రెస్ పార్టీలో ఒక స్థానానికి ఎదిగినప్పటికే తన సొంత గద్వాల నియోజకవర్గానికే తనకు తోచిన మేరకు ఆపదలో ఉ పెన్నిధి, ఆపదలో ఉన్న వారికి ఆపన్న ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు రామాంజనేయులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి ఎన్నో స్థానాన్ని స్థాపించి అత్యున్నత మూలాలు మరిచిపోకుండా తన కాకుండా మండలాల్లో గ్రామాలలో న్న వారికి ఆదుకుంటున్న పేదల హస్తం ఇస్తున్నగద్వాల 27వ,వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రమట్టి వీధి రాజ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే....మరొకసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలియజేశారు

# ఎలగందుల వెంకటేశ్వర్లుకు సూపరింటెండింగ్ ఇంజినీర్ గా పదోన్నతి



హనుమకొండ, జూలై 01(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా నడికూడ గ్రామ నివాసి ఎలగందుల వెంకటేశ్వర్లుకు సూపరింటెండింగ్ ఇంజినీర్ పదోన్నతి కేంద్ర జల కమిషన్ న్యూఢిల్లీ వారు ఎలగందుల వెంకటేశ్వర్లు ను జూన్ 27, 2025 నుండి అమలులోకి వచ్చేలా సూపరింటెండింగ్ ఇంజినీర్గా పదోన్నతి రావడం పట్ల సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. వెంకటేశ్వర్లు గతంలో కృష్ణా, గోదావరి వృత్తాలలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్గా అత్యుత్తమ సేవలందిస్తూ, ఆ ప్రాంతంలోని జల నిర్వహణ, హైడ్రోలాజికల్ సేవల రంగాలలో విశిష్టంగా కృషి చేశారు. హైదరాబాద్లోని కేంద్ర జల కమిషన్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ గా ఆయన చేపట్టబోయే ప్రధాన బాధ్యతలు నిర్వహించారు. గోదావరి నదిలో హైడ్రోలాజికల్ పరిశీలనలు, వరద హెచ్చరికల సిద్ధత, నదీ వ్యవస్థ మార్ఫొలాజికల్ అధ్యయనాలు, గోదావరి నదీ జల నాణ్యత పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జల వనరుల ఇంజినీరింగ్ రంగంలో ఆయన ప్రదర్శించిన సాంకేతిక నైపుణ్యం, నిబద్ధత మరియు దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి వచ్చింది. ఈ సత్కారార్హమైన పదోన్నతికి కార్యాలయ సహచరులు, బంధువులు, స్నేహితులు వెంకటేశ్వర్లును హృదయపూర్వకంగా అభినందించారు. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు

# ఆపదలో చేయూత ముఖ్యమంత్రి సహాయనిధి.

**-నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, జులై 1,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించి ఎల్ ఓ సి మంజూరి పత్రాలను శ్రీనివాస రావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు, గోపాల్ యాదవ్, సంజీవ రెడ్డి, అంజాద్, నర్సింగ్ రావు, ఎండీ షకీల్ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మపురి లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాలు

**-లయన్స్ అధ్వర్యంలో పలువురికి సన్మానం**



ధర్మపురి,జులై 01(వుదయం విలేకరి): పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 320 జి ఏర్పడి10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ ఆదేశాల మేరకు హనుమాన్ విగ్రహం వద్ద ధర్మపురి లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే ను పురస్కరించుకొని ధర్మపురి పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ మాస్టర్, సిబ్బందిని సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి నందు 15 మంది వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా. రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకమైన సేవలు లభిస్తున్నాయని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. తమ సేవలను గుర్తించి తమను సన్మానించినందుకు ధర్మపురి లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చార్టర్ అకౌంట్స్ డే సందర్భంగా సీఏ కే. ఆకాంక్ష ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రొఫెషనల్ డే సందర్భంగా తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు ఆమె లయన్స్ లకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్,డిసి జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, భీమనాతి అశోక్, సాయిని సత్యనారా యణ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# వాహనాలకు వేలంపాట

గద్వాల జూలై 01 (వుదయం ప్రతినిధి) ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ జోగులాంబ గద్వాల జిల్లా నందు వివిధ కేసులలో పట్టుబడిన (2) ద్విచక్ర వాహనాలు, ఒక స్కార్పియో వాహనానికి ఉన్నతాధికారుల ఆదేశానుసారం 3వ తేదీ గురువారం నాడు వేలంపాట నిర్వహించడం జరుగునని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గణపతి రెడ్డి తెలిపారు. కావున ఆసక్తి గలవారు గురువారం ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ వద్దకు వచ్చి ధరావతుగా రూపాయలు 5000/- చెల్లించి వేలంపాటలో పాల్గొని వాహనాలను దక్కించుకోగలరని కోరారు. అట్టి డిపాజిట్ అమౌంట్ వేలం పాట తరువాత తిరిగి ఇవ్వబడునని తెలిపారు.

# జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించాలి.

**-ఎంపిడిఓ అశోక్ కు సమ్మె నోటీసు ఇచ్చిన పారిశుద్ధ కార్మికులు**



చంద్రుగొండ, జులై01: (వుదయం ప్రతినిధి ) మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబలని ఎలా పోషించాలని గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఎంపిడిఓ అశోక్ కు సమ్మె నోటీసును మండలంలోని 14 గ్రామ పంచాయతీల పారిశుద్ధ కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ...... నిత్యం పంచాయతీల్లో పనులు చేసుకునే మాకు చాలిచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని, ప్రభుత్వం నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే మేమూ ఎలా బ్రతకాలన్నారు. అధికారులు మా సమస్యలని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మా డిమాండ్ల పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్మికులు సారయ్య, దేశు, తదితరులు పాల్గొన్నారు...

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



జులై 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): దమ్మపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరియు పశు వైద్యశాల నందు, విధులు నిర్వహిస్తున్నటువంటి వైద్యులు మణిదీప్, తేజ రాణి లను డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ మరియు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని కరోన లాంటి క్లిష్ట సమయాల్లో కూడా పగలు రాత్రి అనే తేడా లేకుండా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్లు నిజమైన యోధులని అన్నారు ఈ కార్యక్రమంలో మరియు పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు దారా ప్రసాద్ , వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్,ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కక్కిరాల రమేష్,సంగం సభ్యులు పసుమర్తి మురళి, దొడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు

# దైవసమానులు వైద్యులు



నారాయణపేట టౌన్ జూలై 1 (వుదయం ప్రతినిధి) మరో దైవ సమానులు వైద్యులని సమాజంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే వైద్య వృత్తి మహోన్నత మైనదని కరోనా విపత్కార పరిస్థితుల్లో తమ ప్రాణాన్ని సైతం లెక్క చేయక మెరుగైన వైద్యం నందించి ఎందరో ప్రాణాలను కాపాడిన దైవ దీశు లు వైద్యులని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. మంగళవారం జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ గీత విశ్వనాథ్, జనరల్ ఫిజిషియన్ గందె కార్తీక్ కుమార్ చిన్న పిల్లల వైద్య నిపుణులు సునీది గందె పూలమాల శాలువ జ్ఞాపికలతో సత్కరించి మిఠాయిలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎస్పి బాలు అభిమానసంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వసంత్ కుమార్, సంగ నర్సింహులు, రామకృష్ణ కళ్యాణి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి**

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య**



నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోర్స్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ నాగర్కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ముద్దనూరు మెడికల్ ఆఫీసర్ సుజనకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యవస్థను విచ్చిన్నం చేయడానికి కార్మికులను ప్రశ్నించే తత్వం నుంచి దూరం చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కొడులు తెచ్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాసే విధంగా మోడీ పరిపాలన చేస్తున్నాడని ఆయన అన్నారు. కనీస వేతనం ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న పాలక ప్రభుత్వాలు మాత్రం కనీస వేతన చట్టాన్ని పక్కకు పెట్టి మోడీ ప్రభుత్వం ఒకరోజు కనీస వేతనాన్ని 178 రూపాయలుగా నిర్ణయించడం దుర్మార్గమని ఈ నిర్ణయం బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు మేలు చేసే విధంగా ఉందని దీని మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికులకు గొడ్డలి పెట్టు లాంటివని అలాంటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని అనే డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచి పోతున్న ఇంకా కార్మికులు కనీస వేతనాల కోసం రోడ్లెక్కడం ఆందోళన చేయడం పాలకుల యొక్క పరిపాలన అసమర్థతకు నిదర్శనమని ఆయన అన్నారు.. మోడీ మాత్రం భారతదేశం వెలిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ దేశంలో ఇంకా ఆకలి దరిద్రం కనీస వేతనాల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నారని ఆ పోరాటాలను విచ్చిన్నం చేయడానికి నాలుగు లేబర్ కొడులు తీసుకువచ్చాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కొడులు వెంటనే రద్దు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్. చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సువర్ణ గౌరమ్మ లక్ష్మి సరిత నాగలక్ష్మి వరలక్ష్మి వెంకటమ్మ నర్మదా మాణిక్యమ్మ చంద్రకళ కృష్ణవేణి మానస మమత తదితరులు పాల్గొన్నారు

# 6356.524 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వుదయం ప్రతినిధి)ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూన్, జూలై మరియు ఆగస్టు మాసములకు సంబంధించిన ప్రజా పంపిణీ (బియ్యం పంపిణీ) జూన్ మాసంలో ఇవ్వమని ఆదేశించగా పంపిణీ చేయడం జరిగినదని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లికు సంబంధించి మొత్తం 1,25,588 కార్డుదారులకు గాను 1,08,492 (86.38) కార్డు దారులకు 6356.524 మెట్రిక్ టన్నుల (89.6 %) బియ్యమును పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులకు సంబంది%శీ%చి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయబడుతుందని కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిరంతర కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధించి మొత్తము 9,362 దరఖాస్తులను కొత్త కార్డు కొరకు మీసేవ ద్వారా స్వీకరించడం జరిగిందని అన్నారు. అందులో 4,520 కార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన 4,396 లబ్ధిదారులకు కార్డులను మంజూరు చేయడమైనదని 16,803 దరఖాస్తులను కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు స్వీకరించడం జరిగిందని, అందులో 14,377 దరఖాస్తులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. కొత్త రేషన్ కార్డు జారీ ప్రక్రియలో మధ్యవర్తి లేదా దళారులను ఆశ్రయించకూడదని, ఒకవేళ చట్టవ్యతిరేఖ పనులు చేసినట్టు గుర్తించిన యెడల, అట్టివారి మీద చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకొనబడునని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నయెడల సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో కానీ జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం,కలెక్టరేట్ లో దరఖాస్తు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

# బంజరు దొడ్డి డబ్బులపై మాజీ సర్పంచ్ ను నిలదీసిన ప్రజలు..



బెల్లంపల్లి, జులై1 (వుదయం ప్రతినిధి) నెన్నెల మండలం గంగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ రసాభాసగా జరిగింది.పంచాయతీ పర్మిషన్ లేకుండా బంజరు దొడ్డి నిర్వహించిన మాజీ సర్పంచ్ కామెర సుధా శ్రీనివాస్ ను ప్రజలు నిలదీశారు.మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి చంధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజలనుంచి బంజరు దొడ్డి నిర్వహకం బట్టబయలైంది.

సంవత్సరం కాలం నుంచి గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా బంజరు దొడ్డి నిర్వహించి డబ్బులను స్వాహా చేసిన మాజీ సర్పంచ్ పై ఎంపిఓ కు ఫిర్యాదు చేయనున్నట్లు కార్యదర్శి లక్ష్మి తెలిపారు.బంజరు దొడ్డి నిర్వహిస్తూ అధికారులకు సమాచారం ఇవ్వకుండా బంజరు దొడ్ల లో వేసిన పశువుల డబ్బులను వాడుకున్నట్లు గ్రామ సభలో బయటపడింది. పంచాయతీ నిబంధనలు తుంగలో తొక్కి పర్మిషన్ లేకుండా బంజరు దొడ్డి నిర్వహించడమెంటని గ్రామ సభలో పాల్గొన్న వ్యక్తులు నిలదీశారు.పంచాయతీ కార్యదర్శి కి గాని ప్రత్యేక అధికారికి గాని ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బంజరు దొడ్డి ఇష్టానుసారంగా నిర్వహించడం డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్ గా ఉన్న సమయంలో బోర్ వేల్స్ సామగ్రి సైతం సర్పంచ్ అధీనంలోనే ఉన్నాయని నిలదీశారు..సదరు వ్యక్తి పై చర్యలకు ఎంపిఓ కు ఫిర్యాదు చేస్తున్నట్లు లక్ష్మి తెలిపారు.అనంతరం గ్రామంలో నెలకొన్న పారిశుధ్యసమస్యలు, రోడ్ల సమస్యలపై ప్రజలు గ్రామ సబ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రోడ్లు,నాళాల పరిశుభ్రత, త్రాగు నీటి సౌకర్యంపై తీర్మానించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, నాయకులు కస్తూరి పోశం,ఆకుదరి రాము, ఓరేం అంకులు,సౌట పర్వతాలు,హరీష్, పొలాస కృష్ణం రాజు,సల్లూరి నరేష్,మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు..

## పూడూరు నుండి వేములవాడ బస్సు ప్రారంభం

చొప్పదండి, జులై 1(వుదయం ప్రతినిధి): చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో పుడూరు నుండి వేములవాడ బస్సు రాకపోకలు మంగళవారం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సు రాకపోకలకు ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**విడాకుల కోసం క్షుద్ర పూజలు**

సిరిసిల్ల, జులై 1(వుదయం ప్రతినిధి):సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో విడాకుల కోసం ఓ వింత ఘటన జరిగింది. అన్యోన్యంగా జీవిస్తున్న ఆశ్రిత-హరిచరణ్ దంపతుల్ని, ఆశ్రిత కుటుంబం కట్నం డబ్బుల కోసం విడిపించాలనుకుంది. ఆమె నిరాకరించడంతో క్షుద్రపూజారిని రంగంలోకి దించారు. హరిచరణ్ ప్రాణాల మీద బెదిరింపులా వ్యవహరించడంతో పోలీసులు విచారణ మొదలుపెట్టారు.

# ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం...

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, జులై 1,(వుదయం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే బోనాల పండుగ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



హనుమకొండ, జూలై 01(వుదయం జిల్లా ప్రతినిధి) : కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను టీడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా మరణిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాల గా మార్చాలి

- డిఎస్ ఎఫ్ ఐ అద్వర్యంలో డి టి డి వో కు వినతి పత్రం



వరంగల్ జులై1 (వుదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఉన్న ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా మార్చాలని వరంగల్ డి టి డి ఓ సౌజన్యకు భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్టి బాలుర వసతి గృహంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుకోడానికి వెళ్లాలంటే దాదాపుగా రెండు మూడు కిలోమీటర్లు ఖాళీ నడకతో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ప్రైవేటు పాఠశాలల ఒత్తిడి తట్టుకోలేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతూ గిరిజనులు విద్యకు దూరమవుతున్నారన్నారు. గిరిజన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గిరిజన ఉన్నతాధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలగా అఫ్ గ్రేడ్ చేయాలని కోరారు. పరిస్థిత ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భారత్ భాస్కర్ నాయక్ వంశీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్యుల పాత్ర కీలకం..

- ఘనంగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం
- వైద్యులకు శాలువాలతో ఘన సన్మానం
- పలు వార్డులలో రోగులకు పండ్ల పంపిణీ

నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి): సమాజంలో వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యుల పాత్ర ఎంతో కీలకమైనదని,కరోనా, ప్రసవలు,ఆక్సిడెంట్, ఇతర ఆరోగ్య క్లిష్ట పరిస్థితులలో రోగులకు అందించిన వైద్య సేవలు వారి సహకారం అవిశ్రాంత కృషి ఎవరు మరువలేరని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్. రఘు అన్నారు. మంగళవారం నాడు లైన్స్ క్లబ్ ఆఫ్ నాగర్ కర్నూల్ మరియు క్లాస్ మెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వైద్యులను శాలువాలు పూలవమాలలతో ఘనంగా సన్మానించారు. భారతదేశంలో డాక్టర్ బిధాన్ చంద్రారాయ్ ఆరోగ్య రంగానికి ఆయన సేవలకు నివాళు లర్పించేందుకు జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991



మొదటిసారిగా జరుపుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ సాధన ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్లు ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్స్ మరియు ఇతర వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి సురేష్, క్లాస్ మెంట్ క్లబ్ అధ్యక్షులు పోల శ్రీనివాస్, ప్రసాద్, సత్య సాయి సేవ సంస్థ కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ప్రొఫెసర్లు డాక్టర్ సుప్రియ,డాక్టర్ సూర్యనారాయణ,డాక్టర్ రవిశంకర్ నాయక్, డాక్టర్ అజీమ్, డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ రాజేష్ గౌడ్,డాక్టర్ కోటేశ్వర్,డాక్టర్ వీణ, డాక్టర్ మోన,డాక్టర్ రాజు,డాక్టర్ భరత్వాజ్,డాక్టర్ అంబుజా, డాక్టర్ సురేశ్, డాక్టర్ శంకర్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సత్యశ్రీ,డాక్టర్ శైలజ, డాక్టర్ రవి కిరణ్,లైన్స్ క్లబ్ సభ్యులు విశ్వప్రసాద్, ప్రేమ్ కుమార్, చిగుళ్లపల్లి రమణ, బాలకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది యాదగిరి,ఇతరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాయ్ గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



రాయపర్తి జులై 1(వుదయం ప్రతినిధి): మండలంలోని తీర్మాలయపల్లి గ్రామంలో కస్తూరి బాయ్ గాంధీ గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ ఆకస్మితిగా మంగళవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సిఆర్పిలతో కలిసి విద్యార్థులు చేస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా మంచి బుషులతో పెట్టాలని వారు కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుర్ర కవిత ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయ భవన పనుల పరిశీలన...

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల జూలై 01 (వుదయం ప్రతినిధి): కోరుట్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయ భవన పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు కోరుట్ల పట్టణంలో నవోదయ విశ్వవిద్యాలయం భవన పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులతో పరిశీలించి పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి అధికారులకు ఆదేశించారు కలర్ ఎలక్ట్రిసిటీ వాటర్ డోర్స్ వేగవంతంగా పూర్తి చేయాలని పూర్తి చేసిన వెంటనే నవోదయ స్కూల్ యాజమాన్యం కు అప్పగించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తోపాటు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జన్మదినోత్సవం రోజు దాతృత్వం చాటిన రాజా గౌడ్




ధర్మపురి,జులై 1 (వుదయం విలేఖరి):ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ శ్రీ సాంబశివ ఆలయ మాజీ చైర్మన్ రాజా గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జగిత్యాలలోని వాల్మీకి నివాసం ,వాల్మీకి ఆవాసం ,భగినీ నివేదిత బాలికల ఆవాసం,అనాధాశ్రమంలో విద్యార్థులకు , వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పలువురు విద్యార్థులకు నగదు సహాయ సహకారాలు అందించారు. ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ అన్న అంటే నేనున్నాంటు సహాయ, సహకారాలు అందిస్తారనీ , రాజాగౌడ్ దాతృత్వం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రఘు, దావన పెల్లి మధుకర్ ఉన్నారు.

## జన్మదిన సందర్భంగా పాఠశాల కు కుర్చీల వితరణ

- కాంగ్రెస్ నేత పొనుగోటి రవీందర్రావు



వెల్దండ జూలై 1 (వు దయం ప్రతినిధి): కాంగ్రెస్ నాయకులు సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కోట) గ్రామంలో నీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు 40 కుర్చీలను వితరణ గావించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పొనుగోటి రవీందర్ లో మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకారం అందజేస్తూ ఉంటానని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రవీందర్రావుని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవసరమైన సేవ చేస్తేనే చక్కని గుర్తింపు

- లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ

నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి): సమాజంలో ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారి అవసరాలు తీర్చడమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల వ్యయం తో జ్ఞానసరస్వతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆలయం శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై ఉండడం, ఆలయానికి అనుబంధం గా అనాథ బాలురను చేరదీసి వారిని సంరక్షిస్తున్న బాల కల్యాణ ఆశ్రమం ఉండడం, కమిటీ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమమునకు చేయూతగా నీటి అవసరం గుర్తించి కమిటీ సభ్యుల కోరిక మేరకు క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షులందరి సహాయంతో లక్షరూపాయలు ప్రోగుచేసి ఈ శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు



రాధారెడ్డి పదవీ కాలం ఈరోజు అనగా జూన్ 30వ తేది తో అయిపోవడం, అధ్యక్షులు గా చివరి రోజును లక్ష్య రూపాయల వ్యయం తో ఒక పెర్మనెంట్ ప్రాజెక్ట్ తో ముగింపు చేయడం అభినందనీయమని రాధా రెడ్డి ని అభినందించారు. ఈ కార్యమానికి ఆర్థికంగా సహకరించిన దాతలను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అందరికీ ఉపయోగ పడే చక్కని సేవా కార్యక్రమానికి నాయకత్వంవహించి సభ్యులతో డబ్బులు సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆలయ నిర్వాహకులు క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో అధ్యక్షులు రాధా రెడ్డి తో పాటు కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, వాస రాఘవేందర్, రామ చంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి శైలజ, లక్ష్మి, రజని, స్వరూప, భాగ్యలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆకారపు విశ్వనాథం, దొడ్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించండి,

- బాలల భవిష్యత్ కోసం అధికారులు కృషి చేయాలి
- ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి): ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... ఆపరేషన్ ముస్కాన్-11ను నాగర్ కర్నూల్ జిల్లాలో విజయవంతం చేయాలని, బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జూలై 1నుంచి 31వరకు ఆపరేషన్ ముస్కాన్ను అన్ని శాఖల అధి కారుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రతి అధికారి పక్కా ప్రణాళిక రూపొందించుకొని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేలా కృషి చేయాలన్నారు. బాలకార్మికులు కనిపిస్తే 1098కు వెంటనే సమా చారం అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బాలకార్మి కులను పనిలో పెట్టుకున్న వారికి చట్ట ప్రకారం శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. .బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటును అందించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ లో 30 మందిని, ముస్కాన్ కార్యక్రమంలో 24 మంది పిల్లలను పనుల నుండి విముక్తి కల్పించి, కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్ , సంక్షేమ శాఖ అధికారి ని రాజేశ్వరి, లేబర్ అధికారి, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

నారాయణపేట టౌన్ జూలై 1 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీ పై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్ల కు తగు నలహాలు,సూచనలు ఇచ్చారు. జిల్లాలోని నదుల



ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు.

భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూ సేకరణ ను పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహసీల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.




# బిజినెస్



## మళ్లీ షాకిచ్చిన బంగారం ధరలు..



అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం ధరలు దాదాపు రూ.5వేల వరకు దిగివచ్చాయి.. అయితే.. ఈ క్రమంలోనే బంగారం ధర మళ్లీ భారీగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. బంగారం ధరలు కాస్త ఊరటనిచ్చినట్టే ఇచ్చి.. అమాంతం మళ్లీ పెరిగాయి.. ఇటీవల కాలంలో లక్ష రూపాయలకుపైగా పరుగులు పెట్టిన పసిడి ధర.. ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ వచ్చింది.. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం ధరలు దాదాపు రూ.5వేల వరకు దిగివచ్చాయి.. అయితే.. ఈ క్రమంలోనే బంగారం ధర మళ్లీ భారీగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. తాజాగా.. బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. పది గ్రాముల బంగారం పై ఏకంగా రూ.1,140 మేర ధర పెరిగింది.. జులై 1 2025 మంగళవారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 98,400 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,200 లుగా ఉంది. గోల్డ్ 24 క్యారెట్ల పై రూ.1140, 22 క్యారెట్లపై రూ.1,050 మేర ధర పెరిగింది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. వెండి కిలోపై రూ.2,300 మేర ధర పెరిగి.. రూ.1,10,00లుగా ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,400 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.90,200 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,400, 22 క్యారెట్ల ధర రూ.90,200లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,20,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,550, 22 క్యారెట్ల ధర రూ.90,350 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,000 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,400, 22 క్యారెట్ల ధర రూ.90,200 ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 గా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.98,400 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,200 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,400, 22 క్యారెట్ల ధర రూ.90,200 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 లుగా ఉంది.

## ప్రజలందరికీ బిగ్ అలర్ట్..

### ఇవ్వాల్టి నుంచి మారనున్న రూల్స్ ఇవే..




దేశవ్యాప్తంగా కొన్ని అంశాల్లో కీలక మార్పులు జరగబోతున్నాయి. జులై 1 (మంగళవారం) నుంచి పలు కీలక రూల్స్ మారబోతున్నాయి. పాన్‌కార్డ్, బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ప్రధానంగా.. నేటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరగనున్నాయి. దేశవ్యాప్తంగా కొన్ని అంశాల్లో కీలక మార్పులు జరగబోతున్నాయి. జులై 1 (మంగళవారం) నుంచి పలు కీలక రూల్స్ మారబోతున్నాయి. పాన్‌కార్డ్, బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. పాన్ కార్డ్ నుంచి రైలు టికెట్ వరకు అమలయ్యే కొత్త నిబంధనలపై ఓ లుక్కేయండి.. ప్రధానంగా.. నేటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ, నాన్ ఏసీ క్లాస్ చార్జీలను పెంచనున్నట్లు రైల్వేమంత్రిత్వ శాఖ ప్రకటించింది. నాన్ ఏసీ కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరుగనున్నాయి. అందులోనూ దూరాన్ని బట్టి టిక్కెట్ రేట్లలో మార్పులు ఉన్నాయి. అలాగే.. తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠిన తరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. దాంతోపాటు.. ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. పాన్ కార్డుల రూల్స్ సైతం మారబోతోన్నాయి. కొత్త పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు కాపీని అందించడం మస్ట్ అంటోంది. ఇప్పటికే పాన్, ఆధార్ కార్డు ఉంటే.. వాటిని లింక్ చేయాల్సి ఉంటుంది. ఈ రెండింటిని లింకు చేసుకునేందుకు డిసెంబర్ 31 వరకు అనుమతి ఇచ్చింది. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025.. ఈ క్రమంలో CBDT దాని గడువును పొడిగించింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 15, 2025ని చివరి తేదీగా ప్రకటించారు. అన్ని రకాల క్రెడిట్ కార్డుల బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ అందుబాటులోకి రానుంది. భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ ద్వారానే అన్ని క్రెడిట్ కార్డ్ బిల్లులను చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది.బ్యాంక్ ఏటీఎం, యుూపీఐ లావాదేవీలపై చార్జీలు విధించనున్నారు. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎం రూల్స్‌లో మార్పులు చేశాయి. నెలలో ఐదుసార్లు మాత్రమే ఉచితంగా నగదు విత్‌డ్రాకి అవకాశం ఇచ్చింది.అలాగే..గేమింగ్ ఫ్లాట్‌ఫామ్‌లపై 10వేల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే క్రెడిట్ కార్డులపై ఒక్క శాతం ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. గ్యాస్ సిలిండర్ ధరల్లోనూ మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ మార్పులు వంట గ్యాస్‌తోపాటు.. వాణిజ్య సిలిండర్ ధరలపైనా ప్రభావం చూపవచ్చు. వాణిజ్య గ్యాస్ ధర స్వల్పంగా తగ్గింది.

## భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర..



గుడ్‌న్యూస్.. జూలై నెల శుభవార్తతో ప్రారంభమైంది. ఈ ఉదయం చమురు మార్కెటింగ్ కంపెనీలు LPG సిలిండర్ల ధరలను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం కలిగించాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. ఈ నెల సిలిండర్ రేటును తగ్గించాలని నిర్ణయించారు. దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 19కేజీల సిలిండర్ ధరను రూ.58.50 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ రేటు రూ.1,665కు చేరింది. తగ్గించిన ధరలు ఇవ్వాల్టి(జులై1) నుంచి అమల్లోకి వచ్చాయి. అటు గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇకపోతే, మారిన గ్యాస్ ధరలు స్థానిక పన్నుల ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రేటు ఉంటుంది

## ప్రగతిపథంలో దూసుకెళ్తున్న

### భారత ఆర్థిక వ్యవస్థ..



బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు.. వెరసి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతకు ఘనీయంగా దోహదపడ్డాయి. ప్రారంభ హై–ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు స్థితిస్థాపకంగా ఉన్నాయని తాజాగా విడుదలైన మే నెల ఎకానమీ రివ్యూ వెల్లడించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ ప్రగతి సానుకూల పథంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి 'మే నెల ఎకనామిక్ సమీక్ష నివేదిక' కేంద్ర మంత్రిత్వ శాఖ శుక్రవారం (జూన్ 27) విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం పురోగతి మార్గంలో దూసుకుపోతుంది.

ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలు అధిక ఫ్రీక్వెన్సీ సూచికతో దూసుకుపోతున్నట్లు సమీక్ష నివేదిక తెలిపింది. మొత్తం మీద భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం సానుకూలంగానే ఉందని తాజా నివేదిక పేర్కొంది. బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు.. వెరసి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతకు ఘనీయంగా దోహదపడ్డాయి. ప్రారంభ హై–ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు స్థితిస్థాపకంగా ఉన్నాయని రివ్యూ సూచిస్తుంది. ఇ–వే బిల్లు ఉత్పత్తి, ఇంధన వినియోగం, PMI సూచికలు వంటి HFIలు నిరంతర స్థితిస్థాపకతను సూచిస్తున్నట్లు ఆర్థిక సమీక్ష పేర్కొంది. రబీ పంటల వృద్ధి, రుతుపవనాల సానుకూలతతో గ్రామీణ డిమాండ్ మరింత బలపడింది. విమాన ప్రయాణీకుల రద్దీ, హోటల్ ఆక్యుపెన్సీ పెరుగుదలకు విరామ, బిజినెస్ ప్రయాణాలు పెరగడం వల్ల అర్బన్ వినియోగం కూడా పెరుగడం శుభసూచకం. మరోవైపు నిర్మాణ రంగ పెట్టుబడులు, వాహన అమ్మకాలు వంటి రంగాలలో తగ్గుదల సంకేతాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తి, ప్రభుత్వ జోక్యం వల్ల మే 2025లో రిటైల్, ఆహార ధరల ద్రవ్యోల్బణం క్షీణతను నమోదు చేసింది. దేశీయ సూచికలు ఎక్కువగా సానుకూలంగా ఉన్నప్పటికీ, బాహ్య పరిణామాల ఫలితంగా ఆర్థిక మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొన్నాయి.

2025 ప్రారంభంలో వాణిజ్య రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ తరువాత రెండవ త్రైమాసికంలో పాక్షికంగా తగ్గుదల, ఆర్థిక మార్కెట్లలో గణనీయమైన అస్థిరతకు దోహదపడింది. అయితే మే నెలలో భారత ప్రభుత్వ బాండ్ మార్కెట్ కాస్త నిలదొక్కుకుంది. RBI రికార్డు స్థాయిలో మిగులు డివిడెండ్ ప్రకటించడం, Q4 FY25 బలమైన వృద్ధి ఇందుక దోహదం చేసింది. తద్వారా మే 30 నాటికి దేశ ప్రభుత్వ బాండ్లపై రిస్క్ ప్రీమియం 182 బేసిస్ పాయింట్లకు దిగొచ్చింది. దేశ ఎగుమతులు మే 2025లో 2.8 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేశాయి. జూన్ 13 నాటికి విదేశీ మారక నిల్వలు 699 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 11.5 నెలల దిగుమతులను కవర్ చేస్తుంది. ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే రూపాయి మితమైన అస్థిరతను ఎదుర్కొంటున్నట్లు ఎకనామిక్ సమీక్ష వెల్లడించింది.

## పారిశ్రామికోత్పత్తి నేల చూపులు

### తొమ్మిది నెలల కనిష్టానికి పతనం



దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. డిమాండ్ సన్నగిల్లడంతో పారిశ్రామిక ఉత్పత్తుల విక్రయాలు పడిపోతున్నాయి. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో కొనుగోళ్లు పడిపోతున్న ఫలితంగా మేలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) తొమ్మిది నెలల కనిష్టానికి క్షీణించింది. కేంద్ర గణంకాల శాఖ సోమవారం వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో గడిచిన మేలో ఐఐపీ 1.2 శాతానికి పతనమయ్యింది. ఇది తొమ్మిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం.

2024 ఇదే మే నెలలో ఐఐపీ వృద్ధి 6.3 శాతం శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే అమాంతం పతనమయ్యింది. ఎన్‌ఎస్‌ఓ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 2.6 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 5.1 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.66 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన మే నెలలో 0.1 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 5.8 శాతం పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 13.7 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 14.1 శాతం వృద్ధిని కనబర్చింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 2.6 శాతంగా ఉంది. గడిచిన మే నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.4 శాతానికి పడిపోయింది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.8 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 6.3 శాతంగా చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే కాలంలో స్థూలంగా పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 1.8 శాతానికి పతనమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఏకంగా 5.6 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నాలుగు రోజుల ర్యాలీకి బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి తెరపడింది. బ్యాంకింగ్‌తో పాటు ఇతర షేర్లలో ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించడంతో ప్రామాణిక సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఒక దశలో 576.77 పాయింట్లు పతనమై 83,482.13 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 120.75 పాయింట్లు కోల్పోయి 25,517.05 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 నష్టాలు చవిచూడగా.. యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంక్ షేర్లు 2 శాతానికి పైగా క్షీణించాయి. బీఎస్‌ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం 0.81 శాతం వరకు పెరిగాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ, బ్యాంకింగ్ అర శాతానికి పైగా నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్ సూచీలు మాత్రం ఒక శాతానికి పైగా పెరిగాయి. తెలంగాణకు చెందిన ఫార్మా కంపెనీ సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు పాశమైలారంలో ఉన్న ప్లాంటులో భారీ పేలుడు సంభవించడంతో కనీసం 12 మంది సిబ్బంది మరణించడంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. అంతేకాదు, పలు పరికరాలు, మౌలిక వసతులు కూడా ధ్వంసమవడంతో ప్లాంట్‌ను 90 రోజుల పాటు మూసివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సిగాచీ షేరు ఒక దశలో 14.82 శాతం వరకు పతనమైంది. చివరికి 11.58 శాతం నష్టంతో రూ.48.79 వద్ద ముగిసింది.

# జాతీయం – అంతర్జాతీయం

## పాకిస్తాన్ లో ఆత్మాహుతి దాడి..



పాకిస్తాన్ లోని నార్త్ వజీరిస్తాన్ లో ఆత్మాహుతి బాంబు దాడి లో 13 మంది చనిపోయారు,10 మంది గాయపడ్డారు. ఈ దాడికి భారతదేశమే కారణమన్న పాకిస్తాన్ ఆరోపణను భారత ప్రభుత్వం తీవ్రంగా తిరస్కరించింది.వజీరిస్తాన్ లో జూన్ 28న జరిగిన ఆత్మాహుతి బాంబు దాడికి భారతదేశాన్ని నిందిస్తూ పాకిస్తాన్ సైన్యం చేసిన అధికారప్రకటనను తీవ్ర ధిక్కారంతో తిరస్కరిస్తున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన జారీ చేసింది.శనివారం నాడు ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ లోని ఉత్తర వజీరిస్తాన్ జిల్లాలో ఒక ఆత్మాహుతి దాడి జరిగింది పేలుడు పదార్థాలతో నిండిన వాహనం సైనిక కాన్వాయ్ పైకి దూసుకెళ్లి పేలుపోయింది. దా పేలుడులో 13 మంది సైనికులు మరణించగా, మరో 10 మంది జవాన్లు గాయపడ్డారు. ఇదే సందర్భంగా 19 మంది పౌరులు కూడా గాయపడ్డారని స్థానిక ప్రభుత్వాధికారి వెల్లడించారు. ఈ దాడి తమపనే అని తాహ్రిక్–ఇ–తాలిబాన్ పాకిస్తాన్ కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ఆహ్మాహుతి విభాగం ప్రకటించింది. పాకిస్తాన్ లోని గిరిజన ప్రాంతాలలో ఇటీవల పెచ్చు పెరిగిన హింసాకాండకు ఈ దాడి అద్దంపట్టింది. 2021లో ఆఫ్ఘనిస్తాన్ లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాకిస్తాన్– ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో తరచు దాడులు పెరిగాయి. ఈ సరిహద్దు దాడులకు కారణమైన టెర్రరిస్ట్ లకు ఆఫ్ఘన్ తాలిబన్లు ఆశ్రయం కల్పిస్తోందని పాక్ పదే పదే ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను ఆఫ్ఘనిస్తాన్ ఖండిస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్తాన్ లో ప్రభుత్వ వ్యతిరేక గ్రూప్ ల దాడుల్లో దాదాపు 290 మంది చనిపోరాయు. వారిలో ఎక్కువ మంది భద్రతా దళాలవారే ఎక్కువ. 2025 గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ లో పాకిస్తాన్ రెండో స్థానంలో ఉంది. గత సంవత్సరం ఉగ్రవాద సంబంధిత మరణాలు 45శాతం పెరిగి. 1,081 కి చేరాయి.

## శివ కుమార్‌కు వంద ఎంఎల్‌ఎల మద్దతు ఉంది



బెంగళూరు: వంద మంది ఎంఎల్ఎ మద్దతు ఉప ముఖ్యమంత్రి డికె శివ కుమార్‌కు ఉందని ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. ముఖ్యమంత్రిగా శివ కుమార్ బాధ్యతలు తీసుకుంటారని కర్నాటక కాంగ్రెస్ నేతలు కామెంట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. ముందు ముఖ్యమంత్రి పదవి నుంచి సిద్ధరామయ్యను తొలగించిన తరువాత శివకుమార్ ను నియమించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు హైకమాండ్‌కు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. మంగళవారం ఇక్బాల్ మీడియాతో మాట్లాడారు. ఇప్పుడు శివ కుమార్‌కు సిఎం పదవి ఇవ్వకపోతే 2028లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సిఎం మార్పు అవసరమని వివరించారు. కర్నాటకలో మంచి పాలన రావాలని వంద మంది కాంగ్రెస్ ఎంఎల్ఎలు కోరుకుంటున్నారని, ఇప్పుడు డికె శివ కుమార్ సిఎం పదవి ఇస్తేనే కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకడుతుందన్నారు. కాంగ్రెస్ హైకమాండ్‌తో జరిగే సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తాలని ఎంఎల్ఎ సూచిస్తున్నారని, కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసునన్నారు. సిఎం మార్పుపై కర్నాటకలో తీవ్ర చర్చ జరుగుతున్న సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మీడియా ప్రశ్నించింది. సిఎం మార్పు విషయం అనేది కాంగ్రెస్ అధిష్ఠానం చేతిలో ఉంటుందని, హైకమాండ్‌లో ఏం జరుగుతుందని ఎవరికీ తెలియదన్నారు. హైకమాండ్ నిర్ణయాల గురించి ఎవరు చెప్పలేరని ఖర్గే స్పష్టం చేశారు. కర్నాటకలోని కాంగ్రెస్ పార్టీ అనవసర వివాదాలు సృష్టించవద్దని నాయకులను హెచ్చరించారు.

## ఆ బిల్లు పాసైతే. కొత్త పార్టీ ఏర్పాటు చేస్తా:



అమెరికా రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న భారీ పన్ను, వలసల బిల్లుపై టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ బహిరంగంగా యుద్ధం ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి వినాశకరమని, దీనికి మద్దతిచ్చే చట్టసభ సభ్యులను వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతానని ఆయన శపథం చేశారు. అంతటితో ఆగకుండా సెనేట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందితే తాను కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని మస్క్ హెచ్చరించారు. అధ్యక్షుడు ట్రంప్ 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరిట ఈ ప్యాకేజీని ముందుకు తెచ్చారు. దీని ద్వారా తన మొదటి పదవీకాలంలో ప్రవేశపెట్టిన పన్ను కోతలను 4.5 ట్రిలియన్ డాలర్ల మేర పొడిగించడం, సైనిక వ్యయాన్ని పెంచడం, దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వలసదారుల భారీ బహిష్కరణలకు నిధులు సమకూర్చడం వంటివి లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ బిల్లు వల్ల దేశ జాతీయ అప్పు పదేళ్లలో 3.3 ట్రిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని, లక్షలాది మంది పేద అమెరికన్లకు ఆరోగ్య సంరక్షణ సబ్సిడీలలో సుమారు 1 ట్రిలియన్ డాలర్ల కోత పడుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ట్రంప్‌కు అధ్యక్ష సలహాదారుగా పనిచేసిన ఎలాన్ మస్క్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ వ్యయాన్ని తగ్గిస్తామని ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక చరిత్రలోనే అతిపెద్ద అప్పుకు ఓటు వేస్తున్న ప్రతి కాంగ్రెస్ సభ్యుడు సిగ్గుతో తలదించుకోవాలి. నా జీవితంలో చివరి పనైనా సరే, వచ్చే ఏడాది ప్రైమరీ ఎన్నికల్లో వాళ్లు ఓడిపోయేలా చూస్తా" అని మస్క్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో తీవ్రంగా హెచ్చరించారు. కొత్త పార్టీ పెడతానని మస్క్ హెచ్చరించడం ఈ వివాదాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. "ఈ పిచ్చి వ్యయ బిల్లు గనక పాసైతే, మరుసటి రోజే 'అమెరికన్ పార్టీ' పుడుతుంది. డెమోక్రాట్–రిపబ్లికన్ ఏకపార్టీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం మన దేశానికి అవసరం. అప్పుడే ప్రజలకు నిజమైన గొంతు ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. సెనేట్‌లో చర్చకు రాబోతున్న వెయ్యి పేజీల ముసాయిదా బిల్లును "పూర్తిగా పిచ్చిది, వినాశకరమైనదని, ఇది దేశంలో లక్షలాది ఉద్యోగాలను నాశనం చేస్తుంది" అని ఆయన విమర్శించారు.

## అమల్లోకి వచ్చిన కొత్త రైల్వే ఛార్జీలు

న్యూఢిల్లీ : రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే చార్జీల పెంపు, టికెట్ బుకింగ్‌లో నిబంధనల అమలుకు సం బంధించి ఆదేశాలు జారీ చేసింది. అర్ధరాత్రి నుంచి కొత్త చార్జీలు అమల్లోకి రానున్నాయని వెల్లడించింది. కొత్త చార్జీలతో పాటు, తత్కాల్ టికెట్ బుకింగ్ లో ఆధార్ త ప్పనిసరి చేశారు. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500 కిలోమీటర్ల వరకు సాధారణ చార్జీలే ఉండనున్నాయి. 501 కిలోమీటర్ల నుంచి 1500 కిలోమీటర్ల వరకు టికెట్‌పై రూ.5 పెంచారు. 1501 కి.మీ.నుంచి 2500 కి. మీల వరకు టి కెట్ పై రూ. 10, 2501 కి.మీల నుంచి 3 వేల కిలోమీటర్ల వరకు టికెట్ పై రూ. 15 పెం చా రు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కిలోమీటర్ కు అర పైసా, మెయిల్ లేదా ఎక్స్ ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ టికెట్లపై కిలోమీటర్ కు ఒక పైసా పెంచారు. నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ టికెట్లపై కిలోమీటర్ కు ఒక పైసా చొప్పున పెంచారు. అన్ని రకాల రైళ్లలో ఎసి అన్ని తరగతులకు కి. మీకు 2 పైసలు చొప్పున పెంచారు. ఈ మార్పులు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. అన్ని జోన్ల మేనేజర్లకు రైల్వే బోర్డు సర్క్యులర్ జారీ చేసింది. రిజర్వేషన్ చార్జ్, సూపర్ ఫాస్ట్ సర్ చార్జీల్లో మార్పు ఉండదని, ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన చార్జీలు అమలు కావని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. రోజువారి ప్రయాణీకుల ప్రయోజనాల దృష్ట్యా సబర్బన్ రైళ్ల చార్జీలు, నెలవారి సీజన్ టికెట్‌లలో ఎటువంటి మార్పులు చేయలేదని పేర్కొన్నారు. రాజధాని, శతాబ్ది, దురంతో, వందేభారత్, తేజస్, హమ్‌సఫర్, అమృత్ భారత్, మహామాన, గతిమాన్, అంత్యోదయ, జన్ శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్, ఎసి విస్టాడోమ్ కోచ్‌లు, అనుభూతి కోచ్‌లు, ఆర్డినరీ నాన్ సబ్ అర్బన్ సర్వీసులు వంటి ప్రీమియర్, ప్రత్యేక రైలు సర్వీసులకు సైతం చార్జీల సవరణ వర్తిస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## 100 కోట్లతో రోడ్డు కానీ, మధ్యలో చెట్లను అలాగే వదిలేసి



జెహానాబాద్: కొత్తగా నిర్మించిన రోడ్డుపై ప్రయాణం ఎంత హాయిగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎలాంటి గుంతలు లేకుండా రోడ్డుకు ఇరువైపుల ప్రకృతిని ఆస్వాదిస్తూ చేసే ప్రయాణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. కానీ, ఆవే చెట్లు రోడ్డు మధ్యలో ఉంటే.. ఆ ప్రయాణం గందరగోళంగా మారుతుంది. బిహార్ రాజధాని పాట్నాకి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెహానాబాద్‌లో ఇలాంటి రోడ్డునే నిర్మించారు. పాట్నా నుంచి గయాకు వెళ్లే మార్గంలో 100 కోట్లతో 7.48 కిలోమీటర్ల మేర జరిగిన రోడ్డు నిర్మాణంలో చెట్లను అలాగే వదిలేశారు. అసలు కారణం ఏంటంటే.. జిల్లా యంత్రాంగం ఈ రోడ్డు నిర్మాణ బాధ్యతలను తీసుకుంది. అయితే చెట్లను తొలగించడానికి అటవీ శాఖను వాళ్లు సంప్రదించారు. కానీ అటవీ శాఖ అందుకు ఒప్పుకోలేదు. ఒకవేళ చెట్లు తొలగిస్తే.. 14 హెక్టార్ల భూమిని పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో ఆ డిమాండ్‌ను పూర్తి చేయలేకపోయిన అధికారులు ఈ విచిత్రమైన పనికి పూనుకున్నారు. రోడ్డుపై ఉన్న చెట్లు ఒక వరుసలో ఉన్నా బాగుండేది.. కానీ, అవి గజిబిజిగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే.. ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడంగా మారింది. ఇప్పటికే ఈ రోడ్డులో పలు ప్రమాదాలు జరిగాయని ఓ వ్యక్తి తెలిపారు. అయితే ఈ రోడ్డును పునరుద్ధరించకపోతే పెను ప్రమాదం జరిగి ఎవరి ప్రాణాలైనా పోతే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## అది ఉన్మాద చర్య నెతన్యాహూ విచారణపై ట్రంప్ ఆగ్రహం



అవినీతి ఆరోపణలకు సంబంధించి ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూపై జరుగుతున్న విచారణను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి తప్పుపట్టారు. ఈ విచారణ ఓ 'ఉన్మాద చర్య' అంటూ ఇజ్రాయిల్ ప్రాసిక్యూటర్లపై మండిపడ్డారు. హమాస్‌తో చర్చలు జరపడంలోనూ, ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలను నివారించడంలోనూ నెతన్యాహూకు ఉన్న సామర్థ్యాన్ని ఇజ్రాయిల్ అధికారులు తక్కువగా అంచనా వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. 'అదుపు తప్పిన ప్రాసిక్యూటర్లు బిబి నెతన్యాహూ విషయంలో ఉన్మాదంతో వ్యవహరిస్తున్నారు. వారి చేష్టలు మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు విఘాతం కలిగిస్తాయి' అని తెలిపారు. 'ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు, ఆ దేశానికి మద్దతుగా నిలిచేందుకు అమెరికా ఏటా అనేక బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇజ్రాయిల్ అధికారులు ఇలాగే వ్యవహరిస్తే ఆ మద్దతుకు కట్టుబడి ఉండబోము' అని ట్రంప్ హెచ్చరిక ధోరణిలో చెప్పారు. కాగా అవినీతి ఆరోపణలపై నెతన్యా హూను సోమవారం విచారించాల్సి ఉన్నప్పటికీ న్యాయవాదుల అభ్యర్థన మేరకు జెరుసలేం జిల్లా కోర్టు విచారణను రెండు వారాలు వాయిదా వేసింది. ఇరాన్‌తో 12 రోజుల పాటు జరిగిన ఘర్షణల నేపథ్యంలో దేశ భద్రత దృష్ట్యా విచారణను వాయిదా వేయాలని న్యాయవాదులు కోరారు. అవినీతి కేసులో తనపై జరుగుతున్న విచారణను నిలిపివేసేలా నెతన్యాహూ ప్రాంతీయ ఘర్షణలను సాకుగా చూపుతున్నారని ఇజ్రాయిల్ పార్లమెంట్ సభ్యులు ఆరోపించారు. ఇజ్రాయిల్‌తో పాటు మా చిన్నారుల భవిష్య త్తును నెతన్యాహూ పణంగా పెడుతున్నారని డెమొక్రాట్స్ పార్టీ సభ్యుడు నామా లజీమి ధ్వజమెత్తారు. నెతన్యాహూ ఇజ్రాయిల్ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నారని యెష్ అతిద్ పార్టీ సభ్యుడు కరైన్ ఎల్హరార్ విమర్శించారు.

నెతన్యాహూ రాజీనామాకు ఇదే సమయ మని మాజీ ప్రధాని నఫ్తాలీ బెన్నెట్ హితవు పలికారు. 'ఆయన ఇప్పటికే 20 సంవత్సరాలు పదవిలో ఉన్నారు. ఇది చాలా ఎక్కువ. ఇజ్రాయిల్ సమాజం విడిపో వడానికి ఆయనే బాధ్యుడు' అని అన్నారు. రాజకీయాలకు కొంత విరామం ఇచ్చిన బెన్నెట్ ఇప్పుడు మళ్లీ క్రియా శీలకంగా వ్యవహరించాలని యోచిస్తున్నారు. ఎన్నికలలో నెతన్యాహూను మరోసారి ఢకొనేందుకు ఆయన సిద్ధపడుతున్నారు.

## ఐఎన్ఎస్ తమల్ జలప్రవేశం



యుద్ధనౌక ఐఎన్ఎస్ తమల్‌ను ఇవాళ జలప్రవేశం చేయనుంది. భారతీయ నౌకాదళం కోసం దీన్ని నిర్మించారు. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో జలప్రవేశం వేడుకను నిర్వహిస్తున్నారు. సుమారు 125 మీటర్ల పొడుగు, 3900 టన్నుల బరువున్న ఈ యుద్ధనౌకను.. వెస్ట్రన్ నావల్ కమాండ్‌లో మోహరించనున్నారు. ఆరేబియా సముద్రంతో పాటు పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఈ యుద్ధనౌక పహారా కాయనున్నది. ఐఎన్ఎస్ తమల్‌ను విదేశాల్లో నిర్మిస్తున్నారు. దీంట్లో 26 శాతం దేశీయ సిస్టమ్స్ ఉన్నాయి. దీనికి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ సామర్థ్యం కూడా ఉంది. ఈ యుద్ధనౌకలో ప్రత్యేకమైన ఎస్‌హెచ్‌టీఐఎల్ వెర్టికల్ లాంచ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఉన్నది. షార్ట్ రేంజ్ ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్ లాంచ్ చేసే సామర్థ్యం ఉన్నది. మధ్యశ్రేణి సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ కూడా ఉంది. ఈ రెండు వ్యవస్థలతో .. క్రూయిజ్ మిస్సైళ్లు, హెలికాప్టర్లు, బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవచ్చు.

## రెచ్చిపోయిన ఇజ్రాయిల్అల్ అక్సా ఆస్పత్రిలో విధ్వంసం



కైరో : గాజా వ్యాప్తంగా డజన్ల సంఖ్యలో వైమానిక దాడులకు ఇజ్రాయిల్ పాల్పడింది. ఆస్పత్రి, స్కూళ్ళు, ఇండ్లపై బాంబుల వర్షం కురిపించింది. మరోవైపు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలిపోవాల్సిందిగా మిలటరీ ఆదేశాలు జారీ చేయడంతో పదాతిదాడులు ఉధృతమవుతాయనే భయాందోళనలు స్థానికుల్లో పెరిగాయి. ఆదివారం వందల సంఖ్యలో ప్రజలు సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లారు. సోమవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కాగా, సోమవారం తెల్లవారుజాము నుంచి 48మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిలీ బలగాలు పొట్టనబెట్టుకున్నాయి. డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. డెర్ అల్ బాలాలోని అల్ అక్సా అమరవీరుల ఆస్పత్రిపై ఇజ్రాయిల్ బలగాలు దాడులు చేశాయి. ఆదివారం సాయంత్రం జరిగిన దాడిలో ఒక ఇల్లు ధ్వంసమైంది. అందులో ఆశ్రయం పొందుతున్న పదిహేను మంది నిర్వాసితులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మహిళలు, చిన్నారులే సగం మంది ఉన్నారు.సుదీర్ఘకాలంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ యుద్ధంలో గాజాలో ఇప్పటివరకు 56,531మంది మరణించారు. 1,33,642మంది గాయపడ్డారు. హమాస్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని మార్చి 18న ఉల్లంఘించిన నేపథ్యంలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు 6,203మంది పాలస్తీనియన్లు మరణించారు. 21,601మంది గాయపడ్డారు.

## కటక్ జిల్లాలోని పబ్లిక్ కమ్యూనిటీ సెంటర్

### కూల్చివేతపై ఒరిస్సా హైకోర్టు ఆగ్రహం



భువనేశ్వర్ : ఒడిశాలోని కటక్ జిల్లాలో బాలిపూర్‌లో దశాబ్దాల నాటి పబ్లిక్ కమ్యూనిటీ సెంటర్‌ను అక్రమంగా, అన్యాయంగా కూలగొట్టడాన్ని ఒరిస్సా హైకోర్టు తీవ్రంగా ఖండించింది. పైగా ఈ కేసులో జ్యుడీషియల్ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతుండగానే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మరీ ఇలా కూల్చివేయడాన్ని తీవ్రంగా విమర్శించింది. ఇది బుల్డోజరు న్యాయానికి స్పష్టమైన ప్రతీకలా వుందని వ్యాఖ్యానించింది. ఈ తరహా కేసులు ఇటీవల కాలంలో పెరిగిపోవడం పట్ల తీవ్రంగా హెచ్చరించింది. ఈ మేరకు జూన్ 20న ప్రభుత్వ తీరుపై ఒరిస్సా హైకోర్టు తీవ్రంగా వ్యాఖ్యలు చేసింది. చట్టపరమైన ప్రక్రియను పక్కనబెడుతూ, జ్యుడీషియల్ అథారిటీకి విఘాతం కలిగిస్తూ, ఏకపక్షంగా ప్రభుత్వం తనకున్న అధికారాలతో ఇలా వ్యవహరించడాన్ని తప్పుబట్టింది. దీనికి ప్రధానంగా తహసిల్దార్‌ను బాధ్యుడిగా పేర్కొంది. ఇలా అక్రమంగా కూల్చివేసిన ఈ ఘటనలో రూ.10లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అందులో రూ.2లక్షల మొత్తాన్ని సదరు తహసిల్దార్ వేతనం నుంచి వసూలు చేయాలని పేర్కొంది. అలాగే సదరు అధికారిపై శాఖాపరమైన విచారణలు కూడా చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఇటువంటి కూల్చివేతల సమయంలో సుప్రీం కోర్టు జారీచేసిన మార్గదర్శకాలను అనుసరించాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది. ఇటువంటి ప్రభుత్వ అత్యుత్సాహం వల్ల ప్రజాస్వామ్య సంస్థల పట్ల ప్రజలకు గల విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించింది. పైగా చట్టబద్ధ పాలనకు కూడా విఘాతం కలుగుతుందని పేర్కొంది. ఆస్తి హక్కులనేవి రాజ్యాంగపరంగా రక్షణ కల్పించాల్సినవని, ప్రభుత్వ అధికారులు కూడా వాటిని గౌరవించాలని హైకోర్టు తన తీర్పులో ఉద్ఘాటించింది. గత మూడు దశాబ్దాలుగా ఈ కమ్యూనిటీ హాల్ ప్రజా సంక్షేమ కార్యకలాపాలకు బాగా ఉపయోగపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను అందచేసింది. 2024కి ముందు వరకు దీనిపై అధికారులు ఎలాంటి అభ్యంతరాలన వ్యక్తం చేయలేదు. కానీ గతేడాది జులైలో ఒక్కసారిగా ఓపీఎల్ఈ చట్టం కింద ఖాళీ చేయించే చర్యలు చేపట్టారు. దాంతో పిటిషనర్లు ఈ చర్యను సవాలు చేస్తూ హైకోర్టుకు వెళ్లారు.

# చక్కని ఆరోగ్యం

## మెదడును ఆరోగ్యంగా ఉంచే సూపర్ ఫుడ్స్..!



ప్రస్తుత రోజుల్లో బిజీ లైఫ్ లో ఉద్యోగ భారం, వ్యక్తిగత బాధ్యతలు పెరిగిపోవడం వల్ల ఎంతోమంది యువత, మధ్య వయస్కులు.. జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపం, మానసిక అలసట వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. శారీరక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో.. మెదడు ఆరోగ్యానికీ అంతే ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడం మన మొత్తం శ్రేయస్సుకు కీలకం. మెదడుకు సహజంగా శక్తిని ఇవ్వాలంటే కొన్ని ప్రత్యేకమైన జీవనశైలి అలవాట్లు.. సరైన ఆహార పద్ధతులు అవసరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో ఎసిటైల్కోలిన్ అనే ముఖ్యమైన న్యూరోట్రాన్స్ మిటర్ ఉంటుంది. ఇది నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేస్తూ శరీరం కదలికల నుంచి జ్ఞాపకశక్తి వరకు ఎన్నో కీలక పనుల్లో పాల్గొంటుంది. ఈ రసాయనం స్థాయి తగ్గితే జ్ఞాపకశక్తి సమస్యలు, కండరాల బలహీనత, ఏకాగ్రత లోపం వంటి లక్షణాలు కనిపిస్తాయి.వయసు పెరిగే కొద్దీ ముఖ్యంగా అల్జీమర్స్ వంటి న్యూరో సమస్యలతో ఎసిటైల్కోలిన్ స్థాయిలు తగ్గుతాయి. అందుకే ఈ స్థాయిలను సహజంగా పెంచడం ద్వారా మెదడు పనితీరును మెరుగుపరచవచ్చు. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి కొన్ని జీవనశైలి మార్పులు పాటించడం చాలా అవసరం. ఇందులో ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల గాఢ నిద్ర తీసుకోవడం ద్వారా మెదడుకు తగిన విశ్రాంతి లభిస్తుంది. ఇది ఎసిటైల్కోలిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. మెదడుకు కసరత్తు ఇవ్వడం కూడా ముఖ్యమే. చదరంగం, పజిల్స్, సంగీతం నేర్చుకోవడం, కొత్త భాషలు నేర్చుకోవడం వంటి మేధో కృషి వలన మెదడులో కొత్త కనెక్షన్లు ఏర్పడతాయి. ఇది న్యూరోట్రాన్స్ మిటర్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. అలాగే ధ్యానం, యోగా, లోతైన శ్వాసలు వంటి విశ్రాంతి పద్ధతుల ద్వారా ఒత్తిడిని నియంత్రించడం వలన మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గడం వల్ల మెదడు మెరుగ్గా పనిచేస్తుంది. ఎసిటైల్కోలిన్ స్థాయిలను పెంచే ఆహారాలు కూడా ఉన్నాయి. గుడ్డు పచ్చసొనలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడుకు నిత్యం అవసరమైన పోషకాన్ని అందిస్తుంది. బాదం, అవిసె విత్తనాలు వంటి గింజలు న్యూరోట్రాన్స్ మిటర్ ను బలోపేతం చేస్తాయి. సాల్మన్, మాకెరెల్ వంటి కొవ్వు చేపల్లో ఉండే ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు మెదడును సురక్షితంగా ఉంచుతాయి. చివరగా పాలకూర, మెంతికూర వంటి ఆకుకూరల్లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఖ ఉంటాయి ఇవి మెదడు కణాలను వాపు నుంచి రక్షిస్తాయి. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగానే మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కూడా సరైన ఆహారం, జీవనశైలి మార్పులు కీలక పాత్ర పోషిస్తాయి. మీరు జ్ఞాపకశక్తిని బలపరచాలనుకుంటే.. నిద్ర, ఆహారం, వ్యాయామం వంటి చిన్న విషయాలపై శ్రద్ధ పెట్టండి.

## లివర్ ఆరోగ్యానికి కాఫీ!



మనలో చాలా మంది రోజును కాఫీతో ప్రారంభిస్తారు. కాఫీ తాగడం వల్ల శరీరానికి అనేక లాభాలు ఉంటాయని మనం చాలా సార్లు వింటుంటాం. నిజానికి కాఫీలో ఉన్న కొన్ని రసాయనాలు మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. యూరోపియన్ కార్డియాలజీ సొసైటీ చేసిన పరిశోధన ప్రకారం.. సుమారు 36 శాతానికి పైగా ప్రజలు ఉదయం కాఫీ తాగుతారని తెలుస్తుంది. 1966 నుండి 2007 వరకు జరిగిన అనేక పరిశోధనలు సమీక్షించి నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ లో ప్రచురించిన అధ్యయనం ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించింది. ప్రతిరోజూ రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్ రాకపోవడమే కాకుండా.. కాలేయానికి సంబంధించిన మరికొన్ని సమస్యలు కూడా తగ్గుతాయని ఆ అధ్యయనం చెప్పింది. దీని వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయ సంబంధ వ్యాధుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఇంకా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనే సమస్యకు కూడా కాఫీ తాగడం మంచిదని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వ్యాధి లోపల కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల వస్తుంది. కాఫీలో ఉన్న కెఫిన్, క్లోరోజెనిక్ ఆమ్లం, ట్రిగోనెల్లిన్, డైటెర్పెన్లు, మెలనాయిడిన్లు వంటి పోషక పదార్థాలు ఈ వ్యాధి పురోగతిని అడ్డుకుంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగి ఉండటమే కాకుండా శరీరంలోని ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించే విధానంలో కూడా సహాయపడతాయి. 3 నుంచి 4 కప్పుల కాఫీ తాగడం వల్ల డీజెనరేటివ్ జబ్బులు (మానసిక నష్టాలు, జీర్ణక్రియ సంబంధ సమస్యలు, గుండె సంబంధ వ్యాధులు) వచ్చే అవకాశం తగ్గుతుందని వివిధ పరిశోధనలు సూచిస్తున్నాయి. కాఫీ తాగడం వల్ల రక్తనాళాల్లోని కొలెస్ట్రాల్, రక్తపోటు కూడా నియంత్రణలో ఉండే అవకాశం ఉంది. అయితే కాఫీ అధికంగా తాగడం వల్ల కొందరికి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అందువల్ల కాఫీ పరిమితంగా తాగడం చాలా ముఖ్యం. 2025లో యూరోపియన్ హార్ట్ జర్నల్ లో విడుదలైన పరిశోధన ప్రకారం.. ఉదయం కాఫీ తాగేవారికి హృదయ వ్యాధుల కారణంగా మరణించే అవకాశాలు సుమారు 31 శాతం తక్కువగా ఉంటాయని తెలిపింది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కాఫీని సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం ఉత్తమం. కాఫీ తీసుకునేటప్పుడు మీ శరీర పరిస్థితిని కూడా గమనించండి. అవసరమైతే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

## ప్రతి రోజూ పాలకూర తింటున్నారా?



పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్. జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి..ఇది అందరికీ తెలిసిందే. అలాంటి ఆకు కూరల్లో అతి ముఖ్యమైనది పాలకూర. శరీరానికి అవసరమైన కేలరీలు పాలకూరలో పుష్కలంగా ఉన్నాయి. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారికి పాలకూర ఎంత గానో ఉపయోగపడుతుంది. పాలకూరలో ప్రోటీన్స్, పిండి పదార్థాలు, ఫైబర్ కలిగి ఉంటుంది. పాలకూరలో ఆమ్లం, విటమిన్ ఏ, విటమిన్ బి6 వంటివి కూడా ఉంటాయి. అలానే ఇతర పోషకాలు కూడా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. పాలకూరను తీసుకుంటే జ్ఞాపక శక్తి పెరుగుతుంది. మెదడు పని తీరులో కూడా వేగం పెరుగుతుంది. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. పాలకూరలో విటమిన్ కె, ఎ, ఫోలేట్, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి.. విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచి జబ్బుల బారిన పడకుండా రక్షిస్తుంది. ఫోలేట్ గర్భవతులకు, శిశువుల అభివృద్ధికి అవసరం. రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. పాలకూరలో ఫోలేట్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన కణాల పెరుగుదల మెరుగవుతుంది,ఐచీూ సంశ్లేషణకు అవసరమైన దీ విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక పోషక విలువలు కలిగి ఉండటంతో పాలకూర ఆరోగ్య ప్రయోజనాలకు నిలయంగా పిలుస్తారు. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచి, పిల్లలు తరచుగా అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది. పాలకూరలోని ఆక్సీకరణ నిరోధకాలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్. జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

## పని ఒత్తిడి డయాబెటిస్‌కు దారి తీస్తుందా?





ప్రస్తుతం ఉద్యోగ జీవితం ఎన్నో సవాళ్లతో నిండి ఉంది. రోజురోజుకీ పనిలో ఒత్తిడి పెరుగుతూ ఉండటంతో ఆరోగ్య సమస్యలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా జరిగిన ఒక అంతర్జాతీయ పరిశోధనలో ఉద్యోగ ప్రదేశంలోని ఒత్తిడి, డయాబెటిస్ మధ్య సంబంధం బయటపడింది. ఇది ప్రతి ఉద్యోగి తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం. ఈ అధ్యయనం ప్రముఖ వైద్య పరిశోధనా పత్రిక అయిన ఆక్యుపేషనల్ అండ్ ఎన్విరాన్ మెంటల్ మెడిసిన్ జర్నల్ లో ప్రచురించారు. దీన్ని స్వీడన్ కు చెందిన కరోలిన్స్కా ఇన్ స్టిట్యూట్ పరిశోధకులు రూపొందించారు. ఈ అధ్యయనం లక్ష్యం.. ఉద్యోగ ప్రదేశంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, మనుషుల మధ్య సంబంధాల్లో కలిగే తేడాలు, ఆరోగ్యంపై ప్రభావాన్ని విశ్లేషించడం. పనిలో ఎక్కువ ఒత్తిడి, ముఖ్యంగా సహోద్యోగులతో కలిగే భావోద్వేగ సంబంధిత గొడవలు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని మహిళలలో 24 శాతం, పురుషులలో 20 శాతం వరకు పెంచుతాయని ఈ అధ్యయనం స్పష్టంగా చెబుతోంది. ఇది ఉద్యోగ ప్రదేశంలో మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. ఈ పరిశోధనలో 2005లో స్వీడన్ లో నమోదైన దాదాపు 30 లక్షల మందికి పైగా వ్యక్తుల డేటాను పరిశీలించారు. వీరిలో వైద్యం, విద్య, ప్రభుత్వం వంటి 20 వేర్వేరు రంగాల ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2006 నుంచి 2020 మధ్య కాలంలో 2 లక్షలకు పైగా వ్యక్తులు టైప్ 2 డయాబెటిస్ తో బాధపడుతున్నారు. వీరిలో ఎక్కువ మంది పురుషులే. పని వాతావరణంలో ఎదురయ్యే ఒత్తిడికి ప్రధాన కారణాలుగా సహోద్యోగులతో మనస్పర్థలు, భావోద్వేగపూరిత ఒత్తిడి, మానసిక అవమానాలు లేదా బెదిరింపులు, ఉద్యోగ భద్రతపై స్పష్టత లేకపోవడం వంటివి ఉన్నాయి. ఈ అంశాలన్నీ కలగలిసి శరీరంలోని హార్మోన్ల స్థాయిలను అస్తవ్యస్తం చేస్తాయని.. దీనివల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి చివరికి టైప్ 2 డయాబెటిస్ కు దారితీస్తుందని శాస్త్రజ్ఞులు వివరించారు. పనిలో ఒత్తిడికి గురైనప్పుడు శరీరంలో కోర్టిసోల్ అనే హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఎక్కువ కాలం ఇలాగే కొనసాగితే.. శరీరంలో ఇన్సులిన్ తక్కువగా పనిచేసే పరిస్థితి ఏర్పడి.. చివరకు టైప్ 2 డయాబెటిస్ వస్తుంది.ఈ సమస్యల నుంచి బయటపడాలంటే ఉద్యోగ స్థలాల్లో సానుకూల వాతావరణం, సహృదయ సంభాషణ, ఒత్తిడి నియంత్రణ, మెడిటేషన్, ఫిట్ నెస్ చర్యలు తప్పనిసరి. ముఖ్యంగా ఉద్యోగులు వారానికి ఒకసారి తమ ఆరోగ్యాన్ని స్వయంగా పరిశీలించుకోవడం మంచిది.

## నానబెట్టిన అంజీర్ తింటే ఆరోగ్యమే!



నానబెట్టిన అంజీర్ పండ్లను రోజూ తినడం వల్ల ఎన్నో వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అంజీర పండ్లు అందరికీ మేలు చేస్తాయి. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు అందిస్తే పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు.. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడొచ్చు అంటున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి అంజీర్ తినటం వల్ల మేలు చేస్తుంది. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది. మార్కెట్లో మనకి డ్రై అంజీర్ దొరుకుతుంది. వాటిని నానబెట్టి తీసుకోవడం వల్ల ముందు చెప్పిన ప్రయోజనాలు అన్నీ పొందవచ్చు. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ కూడా ఉన్నాయి.

# సినిమా



## 'కన్నప్ప' విషయంలో ఇలా జరగడం బాధేస్తుంది

మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ముఖ్యంగా హిందీ వర్షన్‌లో 80 శాతం సీట్లు ఫిల్ అవుతున్నాయి. ఆపై తమిళనాడులో కూడా మంచి టాక్‌తో రన్ అవుతుంది. తెలుగులో కూడా మ్యాట్నీ, సాయంత్రం షోలు హౌస్‌ఫుల్ అయిపోతున్నాయి. అయితే, తాజాగా మంచు విష్ణు తాజాగా సోషల్‌మీడియాలో విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. కన్నప్ప చిత్రం పైరసీకి గురవుతుందంటూ విష్ణు ఆవేదన చెందారు. ఎంతో కష్టపడి సినిమాను నిర్మించామని, ఎవరూ పైరసీని ప్రొత్సహించొద్దంటూ విజ్ఞప్తి చేశారు. కన్నప్ప సినిమా పైరసీకి గురైందని నటుడు మంచు విష్ణు తన ఎక్స్ పేజీలో పోస్ట్ చేశారు. ఇప్పటికే సుమారు 30వేలకు పైగానే అనధికారిక పైరసీ లింక్‌లను తమ టీమ్ తొలగించిందని ఆయన పేర్కొన్నారు. పైరసీ అంటే మరొకరి శ్రమను దోచుకోవడమే.. ఇలాంటి చర్య దొంగతనంతో సమానం అవుతుందన్నారు. ఈ విషయంలో చాలా బాధగా ఉందని విష్ణు ఆవేదన చెందారు. ' మన ఇంట్లో పిల్లలకు మనం దొంగతనం చేయమని మనం నేర్పించం. ఇలా ఒక సినిమాను పైరసీలో చూడడం కూడా దొంగతనంతో సమానమే అవుతుంది. దయచేసి ఇలాంటి వాటిని అరికట్టండి. మా 'కన్నప్ప' సినిమాను ఆదరించండి.' అంటూ విష్ణు కోరారు. కన్నప్ప సినిమా మూడురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 58 కోట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఫస్ట్ షో డివైడ్ టాక్ వచ్చినప్పటికీ ఈ మూవీలో ప్రభాస్ పాత్రతో పాటు మంచు విష్ణు నటన అద్భుతంగా ఉందంటూ టాక్ బయటకు రావడంతో టికెట్లు బాగానే తెగుతున్నాయి. బుక్‌మైషోలో ప్రతిరోజు సుమారు ఒక లక్షకు పైగానే టికెట్లు సేల్ అవుతున్నాయి.




## మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేష్.. ఫస్ట్ లుక్ అదుర్స్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ . అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## 'కుబేర' క్లైమాక్స్ విమర్శలపై కమ్ముల



ధనుష్, అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేర' తెలుగులో మంచి ఫలితాన్నందుకుంది. రిలీజ్ ముంగిట పెద్దగా హైప్ లేకపోయినా.. తొలి రోజు చాలా మంచి టాక్ రావడంతో సినిమా పుంజుకుంది. తొలి వీకెండ్లో భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. ఆ తర్వాత కూడా డీసెంట్ రన్‌తో కొనసాగుతోంది. రెండో వీకెండ్లో కూడా ఈ చిత్రానికి తెలుగులో మంచి వసూళ్లే వచ్చాయి. ఐతే ఇటు విమర్శకులు, అటు ప్రేక్షకులు ఈ సినిమా గురించి చాలా వరకు పాజిటివ్‌గానే మాట్లాడారు కానీ.. సెకండాఫ్, క్లైమాక్స్ విషయంలో మాత్రం కొంతమేర విమర్శలు తప్పలేదు. సినిమా నిడివి ఎక్కువైందని.. ఒక డిఫరెంట్ క్లైమాక్స్ ఆశిస్తే, హీరో చేతిలో విలన్ చావడం అనే రొటీన్ క్లైమాక్స్‌తో కమ్ముల నిరాశపరిచాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలపై శేఖర్ కమ్ముల ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. 'కుబేర' క్లైమాక్స్ గురించి చాలా ఆలోచించాకే.. ఇప్పుడు సినిమాలో ఉన్నది ఖరారు చేశామని కమ్ముల తెలిపాడు. విలన్ చాలా పవర్ ఫుల్ వ్యక్తి అని.. అతడికి వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించి జైలుకు పంపించినా.. తనకున్న పవర్‌తో ఈ సిస్టంను మేనేజ్ చేసి అతను బయటికి వచ్చేస్తాడని.. ఆ స్థాయి వ్యక్తిని ఒక బిచ్చగాడు ఏమీ చేయలేడని కమ్ముల అభిప్రాయపడ్డాడు. అందుకే దేవా చేతిలో అతను చనిపోవడమే కరెక్ట్ అనిపించిందని చెప్పాడు.




## కిరణ్ అబ్బవరం మూవీ ఫస్ట్ లుక్ విడుదల..

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం %ఖ–=ూవీా%. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కిరణ్ అబ్బవరం మాస్ అవతారంలో మెరిసాడు. చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు.ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.కిరణ్ అబ్బవరం %–% చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం.




## మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగాన్ని మార్చి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పూర్తి కాకపోవడంతో మే 30కి వాయిదా వేశారు. అప్పటికీ కింగ్‌డమ్‌కు మెరుగులు దిద్దడం కంప్లీట్ కానందున జూలై 4న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సరిగ్గా ఇదే రోజు నితిన్ తమ్ముడు చిత్రం విడుదలవుతోంది. అయితే కింగ్‌డమ్ వాయిదా పడటం ఖాయం అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. కింగ్‌డమ్ వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ట్వీట్ చేశాడు. నేను ఏం పోస్ట్ చేసినా కింగ్‌డమ్ సినిమా గురించి తిట్లు వస్తూనే ఉంటాయని నాకు తెలుసు. మీకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు మా టీమ్ ఎంతగానో కృషి చేస్తోంది. మీకు మాటిస్తున్నా.. కింగ్‌డమ్ చూశాక మీకు కలిగే అనుభూతిని మాటల్లో చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. నేను ఎంతో నమ్మితే కానీ ఇలా మాట్లాడనని మీకు తెలుసు. ఎందుకంటే ఏమాత్రం తేడా వచ్చినా మీ క్రియేటివిటీ అంతా నాపై చూపిస్తారు. నేను సినిమా చూసి చెప్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు. త్వరలోనే అదిరిపోయే రిలీజ్ డేట్ టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో కలుద్దాం అన్నాడు. దీంతో కింగ్‌డమ్ వాయిదా కన్‌ఫార్మ్ అయిపోయింది.

# దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ-పాస్‌పోర్ట్ సేవలు

ఏంటిది..? దీని వల్ల లాభాలేంటి..?

దేశంలో పాస్‌పోర్ట్ సేవల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) వెర్షన్ 2.0లో భాగంగా ఈ-పాస్‌పోర్ట్‌ను ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్‌ల భద్రతను మెరుగుపరచడం, ఇంటర్నేషనల్ ప్రయాణాలను స్ట్రీమ్‌లైన్ చేయడం, నకిలీ, ట్యాంపరింగ్ నుంచి పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత డాటాను సంరక్షించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటివరకు పైలట్ ప్రాజెక్టుగా కొద్ది నగరాలకే పరిమితమైన 'ఈ-పాస్‌పోర్ట్' సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. 'పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) 2.0' కింద ఈ అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గతవారం అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కొత్త విధానం ప్రయాణికులకు పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.



**ఏమిటీ ఈ-పాస్‌పోర్ట్?**

ఇది సంప్రదాయ పేపర్ డాక్యుమెంట్ వంటిదే. ఈ-పాస్‌పోర్ట్ కవర్‌పై బంగారు వర్ణపు చిన్న సింబల్ ఉంటుంది. సంప్రదాయ పాస్‌పోర్ట్‌లకు భిన్నంగా ఇందులో ఎలక్ట్రానిక్ చిప్ ఉంటుంది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో ఈ-పాస్‌పోర్ట్ అనుసంధానమై ఉంటుంది. పాస్‌పోర్ట్ కవర్‌లో చిప్, యాంటెన్నా పొందుపరిచి ఉంటాయి. ఈ చిప్‌లోనే పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత, బయోమెట్రిక్ డాటా తదితర కీలకమైన వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. తద్వారా అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో అథెంటికేషన్ సులభతరం అవుతుంది.

**ఈ-పాస్‌పోర్ట్ వల్ల లాభాలు**

భద్రత మెరుగుపడుతుంది. నకిలీ, ఫోర్జరీ, వ్యక్తిగత సమాచారం చోరీ నుంచి ఇందులో ఉండే డిజిటల్ సంతకంతో కూడిన చిప్ రక్షణ కల్పిస్తుంది.

అంతర్జాతీయ ప్రయాణాల సామర్థ్యం పెరుగుతుంది.

ఇందులో ఉండే చిప్ సాయంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు చాలా తక్కువ సమయంలో అథెంటికేషన్ చేయగలుగుతారు. సరిహద్దుల్లో తనిఖీలు వేగవంతమవుతాయి.

చిప్‌లో స్టోర్ చేసిన సున్నితమైన డాటాను ఇందులోని పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (పీకేఐ)ఎన్‌క్రిప్ట్ చేస్తుంది. తద్వారా ఆ డాటాను ఎవరూ యాక్సెస్ చేయలేరు. అన్‌ఆథరైజ్డ్ వర్గాలు అందులోని సమాచారాన్ని మార్చలేవు.

**దరఖాస్తు ప్రక్రియ ఇలా..**

ఈ-పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా అధికారిక పాస్‌పోర్ట్ సేవా ప్లాట్‌ఫామ్‌ను సందర్శించాలి.

కొత్త వినియోగదారులు అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇప్పటికే అకౌంట్ ఉన్నవారు నేరుగా లాగిన్ కావొచ్చు.

ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారంను నింపి, సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీఎస్‌కే) లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో (పీఓపీఎస్‌కే) అపాయింట్‌మెంట్ తీసుకోవాలి.

ఇ-పాస్‌పోర్ట్ కోసం నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.

అనంతరం బయోమెట్రిక్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం షెడ్యూల్ చేసిన తేదీన పీఎస్‌కే లేదా పీఓపీఎస్‌కేను సందర్శించి ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

# మస్క్ అద్భుతమైన వ్యక్తి..
# ఆ విషయంలోనే మా మధ్య విభేదాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, మస్క్‌తో విభేదాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలోనే ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మస్క్‌పై అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. 'మస్క్ అద్భుతమైన వ్యక్తి. తెలివైనవారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విషయాల్లో ఆయన చాలా బాగా పనిచేశారు' అంటూ ప్రశంసించారు. ఎలక్ట్రిక్ వాహన పన్ను క్రెడిట్ రద్దు నిర్ణయంపై మస్క్ కలత చెందారని అధ్యక్షుడు తెలిపారు. అది అతడికి కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనాలని తాను కోరుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టిన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.



ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

**మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?**


అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

## వారు దేవుడి శత్రువులు..
## ట్రంప్, నెతన్యాహుపై
## ఇరాన్‌లో ఫత్వా జారీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుపై ఇరాన్‌లో ఫత్వా జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొంటూ ఇరాన్ మత పెద్ద అయతుల్లా మకరెం షిరాజీ ఈ మేరకు ఫత్వా జారీ చేశారు. వారిద్దరూ దేవుడి శత్రువులని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ మతాధికారులపై బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న ఈ ఇద్దరు నేతలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఇస్లామిక్ వ్యవస్థకు మూలస్తంభాలైన నాయకుల ప్రాణాలకు, ముఖ్యంగా సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రాణానికి ముప్పు తలపెట్టడం మతపరంగా నిషిద్ధం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు అలాంటి శత్రువులకు, వారి నేరాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలి. వారి తప్పులకు పశ్చాత్తాప పడేలా చేయాలి' అని మతపరమైన తీర్పులో పేర్కొన్నారు.

## ఖర్గేజీ.. అంతా హైకమాండ్ చేతుల్లోనే ఉందా?..
# మీరు హైకమాండ్ కాదా?



**బెంగళూరు:** కాంగ్రెస్‌లో హైకమాండ్ తీసుకునే నిర్ణయాలకే కట్టుబడి ఉండాలనేది ఎప్పట్నుంచో వస్తుంది. రాష్ట్రాల్లో ఏదైనా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన తరుణంలో అది హైకమాండ్ ఫైనల్ చేస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర సీఎంలు కూడా హైకమాండ్ మాటకు ఎదురుచెప్పకూడదు. ఈ తరహా పరిణామాలను తరుచూ చూస్తూనే ఉన్నాం. మరి హైకమాండ్ అంటే ఎవరు?, ఏఐసీసీ అధ్యక్షుడే కాంగ్రెస్ హైకమాండ్ కదా.. మరి పార్టీ చీఫ్ అయిన మల్లిఖార్జున ఖర్గే నోట నుంచే హైకమాండ్ చూసుకుంటుంది అనే మాట వస్తే ఏమనాలి? ఇప్పుడు అదే జరిగింది. ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే.. 'హైకమాండ్ చేతుల్లో ఉంది' అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కర్ణాటక రాజకీయాల్లో ఏమైనా మార్పులు ఉండబోతున్నాయాగ సీఎంను మార్చబోతున్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే ఒక్క ముక్కలో తెగ్గొట్టి చెప్పేశారు. అది హైకమాండ్ చేతుల్లో ఉంది అంటూ దాటవేత ధోరణి అవలంభించారు. ఇది బీజేపీకి మంచి టానిక్‌లా దొరికింది. అటు కాంగ్రెస్‌ను, ఇటు ఖర్గేపై విమర్శలు చేయడానికి అవకాశం దొరికినట్లయ్యింది. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య సెటైర్లతో విరుచుపడ్డారు. ' ఇక్కడ హైకమాండ్ అంటే ఎవరు? మీరు కాదా?, కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న మీరు హైకమాండ్ కాదా?, మరి ఇంకా హైకమాండ్ ఎవరు? అని తేజస్వి సూర్య పంచ్‌లు వేశారు. కాంగ్రెస్ హైకమాండ్ కనపడదు.. అది మనకు కనిపించదు.. వినిపించని దెయ్యంలా ఉంటుందేమో. మనం మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ ఉందని ఫీలవుతూ ఉండాలి' అని సెటైరికల్ పంచ్‌లు విసిరారు.

## చైనీస్ కంపెనీతో ఒప్పందం..
## హెచ్‌పీవీ9 వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనున్న
## బయోలాజికల్ ఈ సంస్థ



**హైదరాబాద్:** ప్రముఖ చైనీస్ ఫార్మా కంపెనీ రెక్‌బయో టెక్నాలజీ కంపెనీతో బయోలాజికల్ ఈ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. దీనిలో భాగంగా హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నారు. రెక్‌బయో కంపెనీ .. బీఈ సంస్థకు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నది. హైదరాబాద్‌కు చెందిన బీఈ కంపెనీకి.. డ్రగ్ సబ్‌స్టన్స్, టెక్నాలజీని రెక్‌బయో కంపెనీ అందించనున్నది. ఈ ఒప్పందం ప్రకారం.. భారత్‌లో హెచ్‌పీవీ9 టీకాను వాణిజ్య పరంగా అమ్మేందుకు పూర్తి స్థాయి హక్కులు రానున్నాయి. హెచ్‌పీవీ9 టీకాను.. రికాంబినాంట్ వ్యాక్సిన్‌గా డిజైన్ చేశారు. సుమారు తొమ్మిద రకాల హ్యూమన్ పాపిల్లోమావైరస్ నుంచి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుంది. గర్భాశయ, యోని ప్రాంత, మూత్రాశయ, జననేంద్రియ మొటిమలు, నోటి క్యాన్సర్లకు కారణమైన వ్యాధల నివారణకు ఈ వ్యాక్సిన్ పనిచేయనున్నది. హెచ్‌పీవీ గ్రూపులో సుమారు 200 వైరస్‌లు ఉన్నాయి. కొన్నింటిని హై రిస్క్ వైరస్‌లుగా గుర్తించారు. చాలా వరకు హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్లు.. ఇమ్యూన్ సిస్టమ్ ద్వారా నయం అవుతాయి. హై రిస్క్ హెచ్‌పీవీ ల్ల సర్వైకల్ క్యాన్సర్ సోకే ప్రమాదం ఉన్నది. మూత్రాశయ, గర్భాశయ, నోటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తుంటాయి. 2019లో హెచ్‌పీవీ వల్ల మహిళల్లో సుమారు 6.20 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఇక పురుషుల్లో ఆ సంఖ్య 70 వేలుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ వల్ల మహిళల్లో నాలుగోవంత మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో.. సుమారు 90 శాతం సర్వైకల్ క్యాన్సర్ లేదా.. మూత్రాశయ, జననేంద్రియ వ్యాధులు సోకవు. రెక్‌బయో కంపెనీకి చెందిన ఆర్‌ఈసీ603 ప్రస్తుతం 9 నుంచి 45 ఏళ్ల మధ్య వారికి ఇస్తున్నారు. చైనాలో ప్రస్తుతం మూడవ దశ క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ పూర్తి అవ్వగానే, భారీ స్థాయిలో హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను బయోలాజికల్ ఈ సంస్థ ఉత్పత్తి చేయనున్నది.

బయోలాజికల్ ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు రెక్‌బయో కంపెనీ చైర్మెన్ డాక్టర్ లియూ యోంగ్ తెలిపారు. ఈ సహకారంతో అంతర్జాతీయ మార్కెట్లో తమ సంస్థ విస్తరించనున్నట్లు చెప్పారు. హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఇండియాతో పాటు ఇతర దేశాల్లోనూ అందుబాటులో తెచ్చేందుకు రెక్‌బయో కంపెనీతో భాగస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నట్లు బయోలాజికల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల తెలిపారు. కీలకమైన వ్యాక్సిన్లను అందుబాటులో తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు మహిమ వెల్లడించారు.

## పాశమైలారం ఘటన బాధాకరం



**ఢిల్లీ:** సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాం" అని ప్రధాని మోదీ తెలిపారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడ పాశమైలారంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. సిగాచి కెమికల్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. పేలుడు ధాటికి కంపెనీకి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ సహా చాలా భాగం దెబ్బతింది. ఆ సమయంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పరిసరాల్లోనే భారీ సంఖ్యలో కార్మికులు ఉన్నట్లు సమాచారం.

## 'బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం
## ఫిక్సింగ్‌లో భాగమే'



**ఢిల్లీ :** తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం బీజేపీ-బీఆర్ఎస్‌ల మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమేనన్నారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి. బీజేపీ-బీఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయనే విషయం దీని ద్వారా నిరూపితమైందంటూ సెటైర్లు వేశారు. ఈరోజు(సోమవారం, జూన్ 30) ఢిల్లీ నుంచి మాట్లాడిన చామల.. కేసీఆర్ గెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని, అటువంటప్పుడు దోచుకోవడానికి ఏముంటుందని ప్రశ్నించారు కిరణ్‌కుమార్‌రెడ్డి 'మీరు(కేంద్రం) ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తుంది. బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలుపుకోసం బీఆర్ఎస్ చేసింది అందరికీ తెలుసు. రానున్న రోజుల్లో కూడా ఆ రెండు పార్టీలు అదే రూట్ మ్యాచ్‌తో ముందుకు వెళ్లనున్నాయి. హైదరాబాద్‌లో మెట్రోకు పునాదులు వేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. కిషన్‌రెడ్డి.. తెలంగాణ, హైదరాబాద్ సమస్యల విషయంలో నోరు విప్పరు. హైదరాబాద్ నగర ప్రజకు కిషన్‌రెడ్డి చేసిందేమిటి?, ఈ ఏడాది కేంద్రం నయా పైసా ఇవ్వలేదు. విభజన హామీలు నెరవేర్చలేదు. హైదరాబాద్ మెట్రో కోసం ఐదారుసార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వచ్చారు. మనం కట్టిన ట్యాక్సుల్లో మన వాటా వెనక్కి రావడం లేదు. సీఎం రేవంత్ తన ప్రయత్నం తాను చేస్తున్నారు.. కిషన్‌రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచెయ్యాలి' అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

## లలిత్‌మోదీకి సుప్రీంలో చుక్కెదురు



**దిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించడాన్ని సవాలు చేస్తూ.. ఆ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని ఆయన వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే, చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు లలిత్ మోదీకి ఉందని జస్టిస్ పీఎస్ నరసింహ.. ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఫెమాను ఉల్లంఘించినందుకు ఈడీ తనపై విధించిన రూ.10.65 కోట్ల జరిమానాను చెల్లించేలా బీసీసీఐని ఆదేశించాలని కోరుతూ లలిత్ మోదీ గతేడాది డిసెంబర్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో తాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ పాలకమండలికి ఛైర్మన్‌గా ఉన్నానని.. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా ఆయన వేసిన పిటిషన్‌లో అర్థం లేదని పేర్కొంటూ బాంబే హైకోర్టు దానిని కొట్టివేసింది. జరిమానాగా రూ.లక్ష చెల్లించాలని లలిత్ మోదీని ఆదేశించింది. దీంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఐపీఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని లలిత్ మోదీ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దీంతో 2010లో లండన్‌కు పారిపోయిన అతడు.. అప్పటినుంచి అక్కడే ఉంటున్నాడు. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.